




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 142 మంగళవారం 1 - 7 - 2025 చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 142 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 1 TUESDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00

## అరోఇన్‌ఫ్రా పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్ ప్రాజెక్టును రద్దు చేసిన ఏపీ ప్రభుత్వం



నంద్యాల: ఏపీలోని నంద్యాల జిల్లాలో అరోఇన్‌ఫ్రా పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్ ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది. 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టుకు నిర్మాణ కేటాయింపులను రద్దు చేసింది.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. డీపీఆర్ పూర్తి చేయడంలో జాప్యం దృష్ట్యా కేటాయింపులు రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.మరోవైపు సత్యసాయి జిల్లాలో 83 మెగావాట్ల విండ్ సోలార్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్టుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. కనగానపల్లి మండలంలో బెర్రీ అలైస్ సంస్థ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించింది. అంతేకాకుండా అదానీ గ్రూప్‌నకు చెందిన 2 హైడ్రో పవర్ ప్రాజెక్టుల సామర్థ్యం పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతిచ్చింది. అల్లూరి జిల్లా పెదకోటలోని అదానీ ఎనర్జీ -4 అభ్యర్థన మేరకు ప్రాజెక్టు సామర్థ్యాన్ని వెయ్యి నుంచి 1800 మెగావాట్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.విజయనగరం, అనకాపల్లి జిల్లాల పరిధిలోని రైవాడ పంప్డ్ స్టోరేజ్ సామర్థ్యాన్ని పెంచింది. అదానీ హైడ్రో ఎనర్జీ వన్ లిమిటెడ్ అభ్యర్థనను కూడా ప్రభుత్వం ఆమోదించింది. కడప జిల్లా గండికోట అదానీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచింది. దీని సామర్థ్యాన్ని కూడా వెయ్యి నుంచి 1800 మెగావాట్లకు పెంచేందుకు అనుమతిచ్చింది. అదానీ 'రెన్యూవబుల్ ఎనర్జీ 51' ప్రతిపాదనను ఇంధనశాఖ ఆమోదించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## జాతీయ క్రీడల విజేతలకు ఏపీ ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాలు




అమరావతి: రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన 38వ జాతీయ క్రీడా పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఈ మేరకు మొత్తం రూ.91.75 లక్షల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.జాతీయ క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన 15 మంది ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు ఈ నగదు బహుమతి అందనుంది. రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) సంయుక్తంగా ఈ నిధులను మంజూరు చేశాయి. క్రీడాకారులలో స్ఫూర్తిని నింపడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న విషయం తెలిసిందే. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా యువతను క్రీడల వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తోంది. తాజాగా ప్రకటించిన ఈ నజరానాతో క్రీడాకారుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది.

### అమరావతిని దక్షిణాసియాలోనే

# మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తాం: మంత్రి లోకేశ్

- అమరావతి క్యాంటమ్ వ్యాలీ ద్వారా వచ్చే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- 50కి పైగా యూనికార్న్‌ల అభివృద్ధి
- చంద్రబాబు సాంకేతిక విప్లవంలో సెకండ్ చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ
- అమరావతి క్యాంటమ్ వ్యాలీ వర్క్ షాప్ లో మంత్రి నారా లోకేశ్



అమరావతి: సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ అని, ప్రజారాజధాని అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్ లో నిర్వహించిన అమరావతి క్యాంటమ్ వ్యాలీ వర్క్ షాప్ లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ వర్క్ షాప్ కు హాజరైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, విద్యారంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఇతర అధికారులకు స్వాగతం. అమరావతి వర్క్ షాప్-2025కు మిమ్మల్ని స్వాగతించడం గౌరవంగా భావిస్తున్నా. ఇవాళ ఈ సమావేశం దేశంలో అత్యుత్తమ క్వాంటమ్ మేధావుల సమావేశం మాత్రమే కాదు. దేశంలో ఓ కీలక మలుపు కానుంది. భవిష్యత్ లో రాబోయే సాంకేతిక విప్లవానికి సీఎం చంద్రబాబు నేతృత్వం వహి ంచేందుకు సిద్ధంగా ఉన్నారనే సంకేతాన్ని ఇస్తోంది.

**అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తాం:** అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మార్చాలనేది మా లక్ష్యం. ఇక్కడ ఆలోచనలు ఆవిష్కరణలుగా,

## తిరుపతిలో ఓ కారులో రెండు మృతదేహాలు గుర్తింపు

**మృతులను వినయ్, దిలీప్‌గా నిర్ధారించిన పోలీసులు**

**మద్యం మత్తులో కారులో నిద్రించి ఊపిరాడక మృతిచెంది ఉండొచ్చని అనుమానం**

**ఘటనా స్థలం నుంచి నాలుగు బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు**



అమరావతి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతిలో తీవ్ర కలకలం రేగింది. తిరుచానూరు పరిధిలోని రంగనాథం వీధిలో అనుమానాస్పదంగా ఆగి ఉన్న ఓ కారులో ఇద్దరు యువకులు విగతజీవులుగా కనిపించడం స్థానికంగా సంచలనం సృష్టించింది. కారులోంచి దుర్వాసన వస్తుండటంతో

3వ పేజీలో

## గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది



## ఏపీ భాజపా అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ పేరు ఖరారు



విజయవాడ: ఏపీ భాజపా అధ్యక్షుడి ఎంపిక కొలిక్కి వచ్చింది. అధ్యక్ష పదవికి మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ పేరును ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది.ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయన.. గతంలో శాసన మండలిలో భాజపా ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. ఆర్ఎస్ఎస్, బీజేవైఎంలో బాధ్యతలు నిర్వర్తించారు. మాధవ్.. భాజపా సీనియర్ నేత, దివంగత చలపతిరావు కుమారుడు. ఆయన తండ్రి రెండుసార్లు ఎమ్మెల్సీగా పనిచేశారు.అధ్యక్ష పదవికి మధ్యాహ్నం 2 గంటల తర్వాత మాధవ్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం అధ్యక్ష ఎన్నిక నిర్వహించనున్నారు. కర్ణాటక ఎంపీ మోహన్ ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించనున్నారు.

## ఆయుర్వేద ఫార్మసీలో భారీ అవినీతి జరిగింది: భానుప్రకాశ్‌రెడ్డి



తిరుపతి: వైకాపా హయాంలో ఆయుర్వేద ఫార్మసీలో భారీ అవినీతి జరిగిందని తితిదే ధర్మకర్తల మండలి సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడారు.రూ.4 కోట్ల తితిదే నిధులతో మందులు తయారుచేసే యంత్రాలను కొనుగోలు చేశారని, వాటిలో కొన్ని ట్రయల్ రన్‌లోనే కాలిపోయాయని, మరికొన్ని పనిచేయట్లేదని చెప్పారు. తుక్కుకు అమ్మితే రూ.40వేలు కూడా రావన్నారు. సెకండ్ హ్యాండ్ యంత్రాలను కూడా కొనుగోలు చేశారని తెలిపారు." నీతి వ్యాఖ్యలు చెప్పే కరుణాకర్ రెడ్డికి ఈ అవినీతి కనబడలేదా? మందుల యంత్రాలను హైదరాబాద్‌లో అప్పట్లో తితిదే ఒక ఉన్నతాధికారికి చెందిన బోగస్ కంపెనీని నుంచి కొనుగోలు చేశారు. గత పాలకమండలి ఛైర్మన్ భూమనతో పనికి రాని యంత్రాలను కొనిపించిన బోగస్ కంపెనీపై పోలీసులకు ఫిర్యాదు చేస్తా. నిందితులపై వెంటనే కేసు నమోదు చేయాలి. భూమనకు సవాల్ విసురుతున్నా. ఆయుర్వేద ఫార్మసీలో అవినీతిని బయటపెట్టేందుకు ఎక్కడికైనా వస్తా" అని భానుప్రకాశ్‌రెడ్డి తెలిపారు.

# మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది

## జగన్, చంద్రబాబులపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దాసోహమయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రాన్ని ప్రశ్నించే సత్తా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం ఈ జూన్ నెలలోనే 26 జిల్లాల్లో సుమారు 2,500 కిలోమీటర్లు పర్యటించానని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కినా, రాష్ట్రానికి చెందిన ఏ ఒక్క నాయకుడు కూడా కేంద్రాన్ని నిలదీసే పరిస్థితిలో లేరని షర్మిల ఆరోపించారు. "కేంద్రంలో మోదీ అధికారంలో ఉండటానికి చంద్రబాబే కారణం. అయినా కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన కేంద్రంపై కనీస ఒత్తిడి తీసుకురావడం లేదు. మరోవైపు, కేంద్రం మెడలు వంచుతామని చెప్పిన జగన్ చివరికి తన మెడనే మోదీ ముందు వంచారు" అని ఆమె ఎద్దేవా చేశారు. జగన్ ఇప్పటికీ మోదీని ఒక్క మాట అనకుండా, కేవలం చంద్రబాబును విమర్శిస్తూ దత్తపుత్రుడిలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకు కుదిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నా, రాష్ట్రం నుంచి ఒక్క ఎంపీ కూడా దానిపై మాట్లాడకపోవడం దారుణమని షర్మిల మండిపడ్డారు. రాజధాని అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇవ్వడమేంటని ఆమె ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపుతామన్న హామీపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదని గుర్తుచేశారు. విభజన హామీలు ఏపీ అమలు కాకపోయినా, చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోదీకి మద్దతు పలకడం విచారకరమన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మొదటి నుంచి బీజేపీని వ్యతిరేకించారని, కానీ జగన్ మాత్రం మోదీకి గులాంగిరీ చేశారని విమర్శించారు.రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని షర్మిల ధీమా వ్యక్తం చేశారు. "రాజకీయాలపై ఆసక్తి ఉండి, భవిష్యత్తులో ఎమ్మెల్యేలు కావాలనుకునే వారు, రాష్ట్రానికి సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్‌లోకి రావాలి. అందరం కలిసి పనిచేద్దాం" అని ఆమె పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, వైఎస్ఆర్ వంటి నేతల త్యాగాలతో నిండిన కాంగ్రెస్ పార్టీతోనే దేశ, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే రాష్ట్ర విభజన హామీలు పూర్తిగా అమలవుతాయని పేర్కొంటూ, సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ తిరిగి బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి



బాపట్ల,జూన్ 30 (రాయల్ జర్నలిజం) విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు జిల్లా రెవిన్యూ అధికారి కి ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ వింత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అక్రిడేషన్ పొంది మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న తరుణంలో ఫీజులు అధికంగా ఉండి ఏటువంటి జీతభత్యాలు లేకుండా మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఆర్థిక భారం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.గత సంవత్సరం కూడా రాయితీ కల్పించారని ఈ సంవత్సరం కూడా రాయితీ కల్పించి జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



బాపట్ల,జూన్ 30 (రాయల్ జర్నలిజం)బాపట్ల పట్టణంలోని 4వ వార్డులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని పట్ల అందరికీ భక్తి భావాలు కలిగి ఉండాలన్నారు. అనంతరం పట్టణంలోని ఏరియా హాస్పిటల్ రోడ్ లోని కృష్ణ సాయి హాస్పిటల్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భోగి రెడ్డి రమేష్ రెడ్డి, పరిశా రమేష్ గౌడ్, తిరువీధుల శంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భావ కవితా పితామహుడు రాయప్రోలు సుబ్బారావు 41వ వర్ధంతి



బాపట్ల,జూన్ 30(రాయల్ జర్నలిజం)ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలుపరా నీ జాతి నిండు గౌరవమును అంటూ దేశభక్తిని ప్రేరేపించిన కవి రాయప్రోలు సుబ్బారావు అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ ప్రకటించారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన రాయప్రోలు సుబ్బారావు 41వ వర్ధంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. రాయప్రోలు సుబ్బారావు గుంటూరు జిల్లా పెదనందిపాడు సమీప గ్రామమైన గార్లపాడు లో జన్మించారన్నారు. వారు బాపట్లలో నివాసముండుట బాపట్ల పట్టణానికి ఎంతో గర్వకారణమని కొనియాడారు .సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ రాయప్రోలు సుబ్బారావు తృణకంకణము, కష్ట కమల, ఆంధ్రావళి, స్నేహలతా దేవి వంటి ఖండ కావ్యాలు రచించి సామాజిక రుగ్మతలు రూపుమాపటానికి ప్రయత్నించారన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ ఫ్రాన్స్ లో జరిగిన పారిశ్రామిక విప్లవము తర్వాత కళా రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయి అన్నారు. భావ కవిత్వం కూడా ఆ మార్పులలో ఒక భాగం అని తెలియజేశారు. అటువంటి భావ కవిత్వాన్ని తెలుగులో పరిచయం చేసి ప్రచారం చేసిన కవి రాయప్రోలు సుబ్బారావు అని ప్రశంసించారు. సాహితీ భారతి సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూ రాయప్రోలు సుబ్బారావు రచనలలో దేశభక్తి జాతీయవాదం సహజత్వం వంటి భావాలు ప్రస్ఫుటమవుతాయని తెలియజేశారు. ఈ సభలో ఎం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొద్దుపల్లి శ్రీరామచంద్రమూర్తి కాళీదాసు తదితరులు రాయప్రోలు సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# చట్టపరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తాం



బాపట్ల,జూన్ 30(రాయల్ జర్నలిజం)చట్ట పరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలు మూలల నుండి వచ్చిన అర్జీ దారులు వారి వివిధ సమస్యలను స్వయంగా జిల్లా ఎస్పీకి విన్నవించు కున్నారు. వారి సమస్యలను విని, వారు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగ పరిష్కరించి, బాధి తులకు న్యాయం చెయ్యాలని ఎస్పీ ఆదేశి ంచారు. అర్జీలను చట్టపరిధిలో విచారి ంచి పరిష్కరిస్తామని బాధితులకు భరోసా కల్పించారు.ఈ రోజు నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యల తో 49 మంది ఫిర్యాది దారులు అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సీఐ శ్రీనివాసరావు ఇతర అధికారులు



# ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## బాపట్ల జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్



బాపట్ల,జూన్ 30(రాయల్ జర్నలిజం) పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ అధికారుల కు తెలిపారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పి. జి. ఆర్. ఎస్. హాలులో డిఆర్ఓ అధ్యక్షతన జరిగింది. పి.జి.ఆర్.ఎస్. పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. పోర్టల్ లో 50 అర్జీలను ఇంత వరకు సంబందిత అధికారులు చూసియుండలేదని ఆయన అసహనం వ్యక్తపరిచారు. సంబందిత శాఖాధికారులకు నోటీసులు జారీచేయాలన్నారు.పరిష్కరించిన అర్జీల పై సమగ్రంగా ఆడిటింగ్ చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు లిఖితపూర్వకంగా అధికారులకు వినతిపత్రాలను అందించారు. మా సమస్యలు పరిష్కరించాలంటూ అభ్యర్థించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి హామీ ఇచ్చారు. గడువులోగా అర్జీలు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. పెండింగ్ లో లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పరిష్కరించిన తదుపరి వారికిచ్చే ధ్రువీకరణ పత్రం తెలుగులోనే ఉండాలన్నారు.అర్జీలకు సక్రమంగా సమాధానం ఇవ్వడం లేదని ఆయన చెప్పారు. పీజీఆర్ఎస్ అర్జీలపై నిర్లిప్తంగా ఉండరాదన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంతో పనిచేయాలన్నారు.ఐదు సంవత్సరాల వయసు నిండిన ప్రతి పిల్లవాడిని పాఠశాలలో జెర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర గౌడ్ అధికారులకు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల వివరాల మేరకు జిల్లాలో 3వేల 3వందల 71 మంది ఐదు సంవత్సరాల వయసు నిండిన పిల్లలు ఉన్నారని, వారికి



సంబంధించి వారి తల్లిదండ్రుల పేర్లను ఫోన్ నెంబర్లను సేకరించినట్లు ఆయన తెలియజేశారు. జిల్లాలో ఐసిడిఎస్, ఎస్సీ, ఎస్టీ, బిసి,రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎంపీడీవోలు మరియు తహసిల్దార్లు సమన్వయంతో పని చేస్తూ ఈ పిల్లలందరినీ పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకుగాను, వారి తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మౌలిక వసతుల గురించి, ప్రభుత్వం అందించే పథకాల గురించి వారికి అవగాహన కల్పించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. అధికారులు 3371 మంది ఐదు సంవత్సరాల వయసు దాటిన పిల్లలు ఏ పాఠశాలలో చేరారో సంబంధిత వివరాలను నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు పాఠశాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.ఆర్టిజిఎస్ లో భాగంగా జిల్లాలోని ప్రతి శాఖలో జరిగే కార్యకలాపాలను వెబ్సైట్లో నమోదు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర గౌడ్ అధికారులకు తెలిపారు. రాష్ట్ర పరిపాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ నూతన ప్రక్రియలో భాగంగా జిల్లాస్థాయిలో ప్రతి కార్యాలయంలో నిర్వహించే ప్రతి కార్యక్రమాలను, ఆ శాఖ యొక్క ప్రభుత్వ ఉత్తర్వులు, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్వహించే పనులకు సంబంధించి తీసుకునే నిర్ణయాలు, ఉత్తర్వుల నకళ్ళను https ://epts.ap.gov.in నందు నమోదు చేయాలన్నారు. వారానికి ఒక లక్ష డాక్యుమెంట్లను ఈ వెబ్సైట్లో నమోదుకు లక్ష్యాలను నిర్దేశించారని తెలిపారు. డాక్యుమెంట్ల నమోదుపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, జిల్లాల నమోదులపై సమావేశాలు నిర్వహిస్తారని, అందుకు సంబంధించి జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. పి.డి.



శ్రీనివాసరావు రావు, సర్వ శిక్షఅభియాన్ అధికారి నాగిరెడ్డి,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దోమ కాటు నుండి రక్షణ పొందాలి



బాపట్ల,జూన్ 30 (రాయల్ జర్నలిజం) మలేరియా నివారణ మాసోత్సవం ముగింపు కార్యక్రమం ను పురస్కరించుకొని బాపట్ల పట్టణంలో ని మున్సిపల్ హై స్కూల్ నందు సోమవారం ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి . బొకినాల రాజేశ్వరి అధ్యక్షతన విద్యార్థిని విద్యార్థులకు మలేరియా వ్యాధి నివారణ కార్యక్రమం గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ను బాపట్ల పట్టణ హెల్త్ సూపర్వైజర్ జూ గుంట .రాంబాబు గారు నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ. జాతీయ కీటక జనిత వ్యాధి,.మలేరియా వ్యాధి గురించి, కేవలం ప్లాస్మోడియం అనే ప్రోటోజోవన్ పరాన్నాజీవి ని కలిగిన దోమ మానవుని కుట్టుట వలన మాత్రమే ఒకరి నుండి మరొకరికి మలేరియా వ్యాధి సోకిన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని..ప్రతి ఒక్కరూ దోమ కాటు నుండి రక్షణ పొందాలని, మలేరియా వ్యాధి లక్షణాలు సోకిన దోమ కాటు ద్వారా నే వ్యాధి లక్షణాలు,: చలి జ్వరం, శరీర ఉష్ణోగ్రత 102 డిగ్రీల ఫారన్ హీట్ ఉండుట, జ్వరం తగ్గిన వెంటనే విపరీతంగా చెమటలు పోయడం జ్వరం అనంతరం తగ్గుట,తల నొప్పి, ఒళ్ళు నొప్పులు, మూడు రోజులకు ఒకసారి జ్వరం తిరగ బెట్టుట జరుగును. మలేరియా వ్యాధిని గుర్తించుట, జ్వరం లక్షణాలు ఉన్నవారికి రక్త పరీక్షలు నిర్వహించుట , క్లోరో క్వీన్ మాత్రలు ద్వారా వైద్య సేవలు అందించుట, మలేరియా వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఇంటి పరిసరాల లో నీటి నిల్వలు లేకుండా , ఇంటి లోపల మరియు వెలుపల పనికిరాని వాడి పడేసిన వస్తువులై నటువంటి పాత టై రులు, తాగి పడేసిన కొబ్బరిబొండాలు, డిస్పోజబుల్ గ్లాసులు, ఇంటిలోని పూల కుండీలు, నీటి తొట్టెలు , నీటిని నిలువ చేసే పాత్రలు, సంపులు, వాటర్ ట్యాంకులు, సెప్టిక్ ట్యాంక్ గాలిపటాలు, ఫ్రిజ్ లు వెనుక ఉండే నీటి టబ్బులు లోని నీటిలా దోమలు గుడ్లు పెట్టి దోమ లార్వాలు ప్యూపాలు పెరిగి పెద్ద దోమల గా వారం రోజుల్లో అభివృద్ధి చెంది అవి మనుషుల్ని కొట్టడం వలన మలేరియా వ్యాధి వచ్చును. కావున దోమలు పెరగకుండా వాటి ఆవాసాలను ధ్వంసం చేయటం వలన దోమల ను నియంత్రించి మలేరియా వ్యాధి ని మరియు దోమల వల్ల కలిగే అన్ని రకాల కీటక జనిత వ్యాధుల ను అదుపు చేయవచ్చు ను. దోమలు పెరగకుండా ప్రతి శుక్రవారం రోజున ఫ్రైడే ని –డ్రై డే గా పాటించి తీరాలి, దోమతెరలను వాడాలి, ప్రతి శుక్రవారం రోజున ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనవలెను దోమలు పెరిగి నీటిలో మడ్డి ఆయిల్ లేదా కిరోసిన్ పోయడం వలన దోమలు పెరగకుండా నివారించవచ్చును. కావున ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి మలేరియా వ్యాధి ని నిర్మూలించుటకు త్రికరణ శుద్ధి తో ఆరోగ్య సూత్రాలను నియమాలను పాటించి వైద్య ఆరోగ్య సిబ్బంది కి సహకరించవలసినదిగా కోరుచు.పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తో ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం 14 వార్డ్ అక్బర్ పేట యందు పి. డి. పి –వర్క్, జ్వరాలు కొరకు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది, ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డు సచివాలయం ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు



తదితరులు పాల్గొన్నారు.

# నియోజవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్య ప్రభ



ప్రత్తిపాడు జూన్ 30 :
ప్రత్తిపాడు టిడిపి కార్యాలయంలో శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో నియోజవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత ఎన్నికల సంబంధించి, పలువురు నేతలు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు... పార్టీ మండల కమిటీలు గాని, ఎన్నికల నిర్వహణ కమిటీలు,కమిటీలు నియామకం అయినా నియోజవర్గం టిడిపి శ్రేణులు అంతా నాయకురాలు సత్యప్రభ నిర్ణయాన్నీ ఏకగ్రీవంగా అంగీకరించడం జరుగుతుందని తెలిపారు.. మరికొందరు టీడీపీ నేతలు నాయకురాలి నిర్ణయంనకు మద్దతు ప్రకటిందమే కాకుండా వారి పనితీరుకి అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు...నియోజవర్గ పరిశీలకులుగా విచ్చేసిన జిల్లా కి చెందిన నేతలు ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ టిడిపి శ్రేణులు అంతా ఏకగ్రీవంగా నాయకురాలి నిర్ణయంనకు మద్దతు ప్రకటించడం అభినందనీయం అన్నారు...ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన లో తొలి అడుగు పేరిట ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలి అని పిలుపునివ్వడం జరిగింది అన్నారు... అందులో భాగంగా కూటమి పాలనలో జరిగిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం, చేసిన ప్రతి మంచిపని, అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకం, ప్రజలకు తెలియజేయాలని వారు రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యేలకు , ఎంపీలకు మరియు ఇతర నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది అన్నారు...పార్టీ సంస్థాగత ఎన్నికలు, భవిష్యత్తు ప్రణాళిక, ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, రాష్ట్ర ప్రగతి పై కార్యకర్తలు నాయకులు నియోజకవర్గంలో విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు...నియోజకవర్గంలో కూడా మేము ఇప్పటికే కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులను నిర్వహించడం జరిగింది అన్నారు.. ఆ విషయాలు కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత కూటమి నాయకులపై ఉంది అన్నారు...నియోజకవర్గంలో కార్యకర్తలు తన గెలుపు కోసం చేసిన కృషిని, పడ్డ ఇబ్బందులను ఎన్నటికి మర్చిపోను అన్నారు..దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా అభిమానులు...మీరు రాజా ఉన్నతి కోసం నిరంతరం శ్రమించిన మా కుటుంబ సభ్యులు...రాజా గారి ఉన్నతి కోసం ఎంతో శ్రమించి, ఎన్నో త్యాగాలు చేసిన మీరు , వారు దూరమైనప్పుడు నాకు అండగా నిలిచారు..నన్ను మీ ఇంటి ఆడపడుచు గా ఆదరించారు.. ఊహించని మెజార్టీతో గెలిపించారు. అన్నారు..కార్యకర్తల అభిమానంతో, ఆశీస్సులతో అసెంబ్లీలో అడుగుపెట్టిన తనకి అందరి ఋణం తీసుకోవలసిన ఆవశ్యకత ఉంది అన్నారు..తన గెలుపు గెలుపు అందరి గెలుపుగా భావించి , భవిష్యత్తులో అందరికీ అండగా ఉంటానని, అందరి కోసం పనిచేస్తానని, సభాముఖంగా తెలియజేస్తున్నాను అన్నారు..ఏడాది సమయంలో ఇప్పటివరకు ఎవరూ చేయని అభివృద్ధి మంచి పనులు నియోజకవర్గంలో చేసాం...ఏడాది కాలంలో తన హయంలో జరిగిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత ఎన్డిఏ కూటమి శ్రేణులు పై ఉంది అన్నారు మారుమూల ప్రాంతాలకు సైతం రోడ్లు సాధించుకోవడం జరిగింది.నియోజవర్గంలో సీసీ రోడ్లు,బిట్ రోడ్లు.. సాగునీటి కాలువల అభివృద్ధి పనులు.. గోశాల నిర్మాణం, ఏలేశ్వరంలో డిగ్రీ కాలేజ్ నిర్మాణం... పెదమల్లాపురం రోడ్డు నిర్మాణం.. వాటర్ ట్యాంకర్ నిర్మాణం.. అంగన్వాడి భవనాలు నిర్మాణం.. నియోజకవర్గంలో వివిధ పాఠశాలలకు అదనపు తరగతి గదులను , అదనపు తరగతులను తీసుకురావడం జరిగింది. అన్నారు..నియోజవర్గానికి అవసరమైన నిధులను తీసుకురావడానికి అసెంబ్లీ వేదికగా పలుమార్లు మాట్లాడడం జరిగింది.. రాష్ట్రంలో వివిధ మంత్రులను కలుస్తూ నియోజకవర్గ సమస్యలను వారికి తెలియజేయడం జరిగింది ఈ సంఘటనలు , విజయాలు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పేరిట ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరుచున్నాము అన్నారు... కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది: మంత్రి నారాయణ

అమరావతి: గత వైసీపీ ప్రభుత్వం మున్సిపల్ శాఖకు చెందిన సుమారు రూ.3 వేల కోట్ల నిధులను పక్కదారి పట్టించిందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, రూ.10 లక్షల కోట్ల అప్పులను ప్రజలపై మోపిందని ఆయన విమర్శించారు. సోమవారం నెల్లూరు నగరంలోని 45వ డివిజన్ పొగతోటలో కాలువ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు అనుభవంతో రాష్ట్రంలో పరిస్థితులు మళ్లీ గాడిన పడుతున్నాయని అన్నారు. "గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది. రూ.పది లక్షల కోట్ల అప్పు రాష్ట్రానికి మిగిల్చి వెళ్లింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు అనుభవంతో పరిస్థితులు గాడిన పడుతున్నాయి. వైసీపీ ఆపేసిన అభివృద్ధి పనులన్నీ తిరిగి ప్రారంభిస్తున్నాం" అని ఆయన తెలిపారు.నెల్లూరు నగరంలో 6.7 కిలోమీటర్ల మేర ఉన్న కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభించామని, రాబోయే 15 రోజుల్లో ఈ పనులను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.అలాగే పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు సిద్ధం చేసిన వీఆర్ హైస్కూల్‌లో సోమవారం నుంచే తరగతులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి నారాయణ ప్రకటించారు. ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, రాష్ట్రాన్ని తిరిగి ప్రగతి పథంలో నిలుపుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తాం: మంత్రి లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)
ఆవిష్కరణలు పరిశ్రమలుగా మారేలా ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇది ఒకరోజు కార్యక్రమం కాదు. ఇది దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఉద్యమం. ఇందుకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా నిలవబోతోంది. క్యూబిట్ ఆర్కిటెక్చర్ నుంచి క్రయో ఎలక్ట్రానిక్స్ వరకు, ఆల్గోరిథం అభివృద్ధి నుంచి అంతర్జాతీయ క్వాంటమ్ ప్రమాణాల వరకు మేం పూర్తిస్థాయిలో క్వాంటమ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తాం. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన 156 క్యూబిట్లను కలిగిన ఐబీఎం క్యాంటమ్ సిస్టమ్-2 త్వరలోనే అమరావతిలో అందుబాటులోకి రానుంది. ఇది చాలా గర్వించదగ్గ విషయం. ఆసియాలో మొట్టమొదటి క్వాంటమ్ ప్రమాణాల టెస్ట్‌బెడ్‌ను ఎన్పీఎల్, ఐఈఈఈ, సీయాక్, ఏడబ్ల్యూఎస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఐబీఎం, టీసీఎస్, హెచ్ సీఎల్, టెక్ మహీంద్ర వంటి అగ్రగామి సంస్థల సహకారంతో క్వాంటమ్ స్టారప్ ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. ఈ కార్యాచరణకు వ్యూహాత్మక దూరదృష్టి ఉంది. ఇది ప్రధాని మోదీ ప్రకటించిన జాతీయ క్వాంటమ్ మిషన్ కు అనుసంధానంగా, గ్లోబల్ భాగస్వామ్యాలతో నిర్మించడం జరుగుతుంది. ఐఐటీలు, ఐఐఎస్, టోక్యో యూనివర్సిటీల సహకారం తీసుకోవడం జరుగుతుంది.

**చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ**

సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ. చంద్రబాబు మొదటి చాప్టర్ ఐటీ అన్నప్పుడు నేను ఏడో తరగతి చదువుతున్నాను. దక్షిణాసియా క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి చెందుతుంది. సాఫ్ట్ వేర్ రంగానికి సిలికాన్ వ్యాలీగా అమరావతి క్యాంటమ్ వ్యాలీ అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ సాధనకు అనుగుణంగా పనిచేస్తూ ప్రపంచపటంలో అమరావతి క్యాంటమ్ కు చోటు దక్కేలా కృషిచేద్దాం.

**ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుంది**

సీఎం చంద్రబాబు లాంటి నాయకుడు ఉండటం మన అదృష్టం. విజన్ అంటే ఇప్పుడు వెలాసిటీ, ఇన్నోవేషన్. గ్లోబల్ రేస్ లో చేరడం కాదు.. మనమే దారి చూపాలి. ఫలితంగా ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుంది. క్వాంటమ్ సైన్స్ ను ఇంజనీరింగ్ లోనూ భాగం చేస్తున్నాం. అమరావతిని క్యాంటమ్ టెక్నాలజీలకు కేంద్రంగా మారుస్తాం. ఇన్నోవేటివ్, స్టార్టప్ లకు ఈ క్యాంటమ్ వ్యాలీ పార్క్ ఓ లాంచ్ ప్యాడ్ అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సందీప్ పటేల్, ఐబీఎం క్వాంటమ్ అడాప్షన్ వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రోడర్, టీసీఎస్ టెక్నాలజీ, స్టాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్న, ఎల్ అండ్ టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, అడ్వైజర్ ఎంవీ సతీశ్, ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కే మధుమూర్తి, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోఠి, తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజన కార్మికులు, స్కూలు ఆయాల ధర్నా

**జనవరి నుండి వేతనాలు లేకపోతే ఎలా బ్రతకాలని ఆవేదన :మెనూ ఛార్జి విద్యార్థికి 20 రూపాయలకు పెంచాలని డిమాండ్**



కాకినాడ, కలక్టరేట్ : జూన్ 30 : మధ్యాహ్న భోజన పథక కార్మికుల పెండింగ్ బిల్లులు వేతనాలు విడుదల చేయాలని స్కూలు ఆయాలకు బకాయి పెట్టిన ఆరు నెలల వేతనాలు తక్షణం చెల్లించాలని కోరుతూ సిఐటి ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి, జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి, జిల్లా కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ,కాకినాడ రూరల్ ప్రాంతంలో మధ్యాహ్న భోజన కార్మికుల నుండి గుడి పేరుతో మరియు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ పేరుతో ప్రతి నెల మామూళ్లు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ పనిచేసే స్కూల్ ఆయాలకు జనవరి నుండి వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదని, ఇచ్చే ఆరు వేతనం నెలల తరబడి బకాయి పెడితే కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్న రోజుల్లో మెనూ ఛార్జీ ప్రతి విద్యార్థికి 20 రూపాయలు లేనిదే వండి పెట్టడం అసాధ్యంగా మారిందని, వంటగ్యాసను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిరుద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ తొలగింపులు రాజకీయ వేధింపులు అధికమయ్యాయని, తక్షణం వీటిని ఉపసంహరించుకోకపోతే భారీ ఆందోళనలకు సిద్ధపడతామని హెచ్చరించారు. ప్రభుత్వమే కార్మిక చట్టాలను అమలు చేయకపోతే ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. తక్షణం మధ్యాహ్నం భోజన పథక కార్మికులకు, స్కూలు ఆయాలకు పీఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు షేక్ పద్మ, వై సత్యనారాయణ, కాళ్ల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, మిడ్డే మీల్ సంఘం జిల్లా కార్యదర్శి కరకు సుబ్బలక్ష్మి, క్రీ మునికంత , లక్ష్మి, మంగ లక్ష్మి, దేవుడమ్మ, వెంకటలక్ష్మి, దుర్గమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ఓ కారులో రెండు మృతదేహాలు గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)
అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కారు డోర్లు తెరిచి చూడగా, లోపల ఇద్దరు యువకుల మృతదేహాలు కనిపించాయి. వారిని వినయ్, దిలీప్‌గా పోలీసులు గుర్తించారు. కారు లోపల నాలుగు బీరు బాటిళ్లు లభ్యం కావడంతో, యువకులు మద్యం సేవించి ఉండవచ్చని ప్రాథమికంగా నిర్ధారించారు. మద్యం మత్తులో కారు అద్దాలు మూసేసి ఏసీ ఆన్ చేసుకోకుండా నిద్రపోవడంతో, ఊపిరి ఆడక మరణించి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.అయితే, యువకుల మృతిపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిన మరణం కాకపోవచ్చని, దీని వెనుక వేరే కారణాలు ఉండవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై సాయినాథ్ చౌదరి తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు మృతదేహాలను కారు నుంచి బయటకు తీసి, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. యువకుల మృతికి కచ్చితమైన కారణాలు తెలుసుకునేందుకు అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతున్నామని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు .

# జనం మెచ్చిన యువనాయకుడు సందీప్: తాటికాయల

**ఘనంగా పంతం సందీప్ జన్మదిన వేడుకలు..**
**జిజిహెచ్‌లో సుమారు వెయ్యి మందికి అన్నదానం...**




కాకినాడ రూరల్: జూన్ 30 : కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు పంతం సందీప్( బబ్లు) పుట్టినరోజు సందర్భంగా సోమవారం జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్



సెక్రెటరీ తాటికాయల వీరబాబు ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఆవరణంలో( జి జి హెచ్) ఆసుపత్రికి వచ్చిన సుమారు వెయ్యి మంది రోగులకు, కార్మికులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జన సైనికుడు తాటికాయల వీరబాబు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా నిరంతరం నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ వాటికి పరిష్కార మార్గాలను చూపిస్తూ జనం మెచ్చిన యువ నాయకుడిగా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకుంటున్నారని,పంతం సందీప్ అన్న ఆయురారోగ్యాలతో ఉండి జనసేన ,కూటమి నాయకులను, ముందుకు నడిపించాలని ఆకాంక్షిస్తూ దేవుని ప్రార్థిస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సిరంగి శ్రీనివాసరావు, తోటకూర సతీష్, గోపు వెంకటరమణ, గేదెల చిన్నారావు, సురేష్ నాయుడు,రామిశెట్టి సునీల్, తురగా సంతోష్ టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాండీ ఆధ్వర్యంలో ఘనంగా సందీప్ పుట్టినరోజు వేడుకలు




కాకినాడ జూన్ 30 : కాకినాడ గ్లాస్ హౌస్ సెంటర్లో గల శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకులో శాండీ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ పుట్టినరోజు వేడు కలు ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సుమా రు 150 పైగా యువకులు కేకు కట్ చేసి అనంతరం రక్తదానం చేసారు. దీనికి ముఖ్య అతిథులుగా బన్ను ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ యువసేన వ్యవస్థాపకులు డాక్టర్ సతీష్,శేఖర్,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పెషల్ రిక్వెస్ట్

తిరుమల: తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చంద్రబాబుకు ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. టీటీడీ శ్రీవారి దర్శన టికెట్ల కోటాను తెలంగాణ ఆర్టీసీ, పర్యాటక శాఖకు కేటాయించాలని కోరారు. ఆరు నెలల క్రితం టీటీడీ ఈ టికెట్ల జారీని నిలిపివేసింది. మరోవైపు, టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ కూడా శ్రీవారిని దర్శించుకున్నారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తిరుపతిలోని శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఈ పరిణామాల వెనుక ఆంతర్యం ఏమిటి?ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పెషల్ రిక్వెస్ట్ చేశారు. తెలంగాణ ఆర్టీసీ, పర్యాటకానికి టీటీడీ శ్రీవారి దర్శన టికెట్ల కోటా కేటాయించాలని చంద్రబాబుకు విన్నవించారు. సజ్జనార్ ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. టీటీడీ ఆరు నెలల క్రితం తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖకు టికెట్ల జారీ నిలిపేసిందని తెలిపారు. ఈ దర్శన టికెట్ల అంశాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి విన్నవించామని.. టికెట్లు జారీ చేయాలని కోరారు. ఈ విషయంపై టీటీడీ అధికారులను కలిసి టికెట్లు జారీ చేయాలని కోరుతామన్నారు సజ్జనార్. గతంలో ఆర్టీసీతో పాటుగా పర్యాటకశాఖకు టీటీడీ కొన్ని దర్శన టికెట్లు కేటాయించేది. అయితే ఆరు నెలల క్రితం టీటీడీ ఈ కోటాను ఆపేసింది.మరోవైపు తిరముల శ్రీవారిని టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయం దగ్గరకు చేరుకున్న ఆయనకు టీటీడీ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆశీర్వచనం, అధికారులు తిరుమల శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.తిరుపతి రాయల చెరువు రోడ్డులోని శ్రీ శక్తిపీఠం శ్రీ పాతాళ శ్వేత వారాహీ క్షేత్రంలో శ్రీ వారాహీ నవరాత్రులు సందర్భముగా శ్రీ శ్రీ శ్రీ అమ్మవారిని టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు ఆదివారం దర్శించుకున్నారు.

అనంతరం శ్రీ మరకత శక్తి కాళీదేవి, శ్రీ మరకత సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ శక్తి పీఠాదేశ్వరీ మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానంద భారతి స్వామిని మర్యాద పూర్వకంగా ఛైర్మన్ కలుసుకున్నారు. శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించి స్వామి వారు, మాతాజీ వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు. శ్రీ శక్తి పీఠంలో చాలా మంచి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఈ పీఠంలో పూజా కైంకర్యాలు, అన్నదానం చాలా బాగా చేస్తున్నారని చెప్పారు.ఈ పీఠాన్ని సందర్శిస్తే కష్టాలు తీరుతాయనే విశ్వాసంతో భక్తులు చాలా మంది వస్తున్నారని ఛైర్మన్ చెప్పారు. ప్రస్తుతం టిటిడి చాలా మంచి కార్యక్రమాలు చేపడుతున్నట్లు శ్రీ శక్తి పీఠం నిర్వాహకులు అభినందించారని తెలిపారు.ముందుగా టిటిడి ఛైర్మన్ శ్రీ శక్తి పీఠం చేరుకోగానే నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం టిటిడి ఛైర్మన్ ను సత్కరించి వైదేహి మాలను సమర్పించారు. శ్రీ శక్తి పీఠం తరుపున పుస్తక ప్రసాదాన్ని ఛైర్మన్ కు అందించారు. అనంతరం స్వామి, అమ్మవారిని టిటిడి ఛైర్మన్ శాలువాతో సత్కరించి శ్రీవారి ప్రసాదాలను అందించారు.

# ఏపీ ప్రజలకు శుభవార్త.. ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగక్కర్లేదు, వాట్సాప్‌తో చాలా ఈజీగా




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్తి పన్ను చెల్లింపులను సులభతరం చేస్తూ సరికొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇకపై వాట్సాప్ మనమిత్ర ద్వారా ఎక్కడి నుంచైనా ఆస్తి పన్ను చెల్లించవచ్చు. దీనివల్ల గ్రామ పంచాయతీల్లో స్మార్ట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా రాష్ట్రంలోని చాలా మందికి వారి ఆస్తుల పన్నులు చెల్లించడం సులభం అవుతుంది. అంతేకాదు, పంచాయతీల్లో అవినీతిని కూడా అరికట్టవచ్చు అంటున్నారు. ఈ కొత్త విధానం అక్టోబర్ నుంచి అందుబాటులోకి రానుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. ఆస్తి పన్నులు చెల్లించేందుకు ఆఫీసులు, మీ సేవల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ఇకపై చాలా ఈజీగా ఆస్తిపన్ను చెల్లించే అవకాశం కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వం వాట్సప్ మనమిత్ర ద్వారా ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా గ్రామ పంచాయతీల్లో స్మార్ట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.. ఆస్తి పన్ను, నీటి కుళాయి బిల్లులు, వ్యాపార లైసెన్స్ ఫీజులు వంటివి ఇకపై స్మార్ట్‌ఫోన్ నుంచే చెల్లించొచ్చు. దీనివల్ల చాలామందికి వారి సొంత ఊళ్లలోని ఆస్తుల పన్నులు చెల్లించడం సులభతరం అవుతుంది. అలాగే పంచాయతీల్లో జరిగే అవినీతిని కూడా అరికట్టవచ్చు అంటున్నారు.రాష్ట్రంలోని 13,326 పంచాయతీల్లో ఇళ్లకు సంబంధించి చాలామంది యజమానులు వేరే వేరే చోట్ల ఉంటున్నారట. ఈ 13,326లో కూడా 15% మంది రాష్ట్రం బయట ఉంటున్నారని అంచనాలు ఉన్నాయి. వాట్సాప్ ద్వారా వారసత్వంగా వచ్చిన ఆస్తుల పన్నులు కట్టడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది అంటున్నారు. ఆస్తి పన్నుకు సంబంధించిన వివరాలను వాట్సాప్ మనమిత్ర సేవలకు లింక్ చేస్తున్నారు అధికారులు. ఈ వాట్సాప్ సేవల ద్వారా ఎక్కడి నుంచైనా సులువుగా పన్ను చెల్లించొచ్చని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ సరికొత్త విధానంపై ట్రయల్ రన్ నిర్వహించారు.. ఈ సేవల్ని అక్టోబరు నుంచి అన్ని పంచాయతీల్లో అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. వాట్సాతప్ ద్వారా పన్నుల్ని చెల్లిస్తే పంచాయతీల్లో అక్రమాలు తగ్గుతాయి అంటున్నారు.ప్రతి ఏటా పంచాయతీల ద్వారా రూ.822.46 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉంటుంది.. గతంలో కొన్ని సందర్భాల్లో కొందరు సిబ్బంది డబ్బులు వసూలు చేసి రికార్డుల్లో మాత్రం నమోదు చేయడం లేదు. ఇలాంటి అక్రమాలను అరికట్టేందుకు గతేడాది ప్రభుత్వం 'స్వర్ణ పంచాయతీ' పోర్టల్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. దీని ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి డబ్బులు చెల్లించవచ్చు అంటున్నారు. ఈ విధానంతో 2024-25లో ఆస్తి పన్ను వసూళ్లు పెరిగాయంటున్నారు. ఇప్పుడు వాట్సాప్ ద్వారా పన్నుల చెల్లింపు మరింత సులువుగా ఉంటుందని చెబుతున్నారు.

# ఏపీలో కొత్త నేషనల్ హైవే నాలుగు లైన్లుగా.. ఈ రూట్‌లో విశాఖపట్నం త్వరగా వెళ్లొచ్చు, టోల్ ఫీజ్‌పై కీలక నిర్ణయం



అమరావతి : తెలుగు రాష్ట్రాల ప్రజలకు శుభవార్త.. మరో నేషనల్ హైవే ప్రజలకు అందుబాటులోకి వస్తోంది. దేవరపల్లి-ఖమ్మం జాతీయ రహదారి నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఈ నూతన హైవే అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుండి విశాఖపట్నం మధ్య ప్రయాణ సమయం రెండు గంటలు తగ్గుతుంది. ప్రయాణించిన దూరం మేరకే టోల్ ఛార్జీ వసూలు చేసే విధానంతో ఈ ఏడాది చివరి నాటికి రహదారిని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఆటోలు, బైక్‌లకు అనుమతి లేదు.తెలుగు రాష్ట్రాల మధ్య మరో కొత్త నేషనల్ హైవే ప్రజలకు అందుబాటులోకి రాబోతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య ప్రయాణ సమయం తగ్గించేందుకు దేవరపల్లి-ఖమ్మం మధ్య హైవే పనులు ముగింపు దశకు వచ్చాయి. తాజాగా ఈ హైవేకు సంబంధించి.. ఎంత దూరం వెళ్తే అంత టోల్ కట్టే విధానం అమలు చేయాలని భావిస్తున్నారు. ఈ ఏడాది చివరి నాటికి దీని నిర్మాణం పూర్తిచేసి వాహనాలను అనుమతించనున్నారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య ప్రయాణించే వారికి ఈ హైవే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ కొత్త హైవేతో ద్వారా రెండు గంటల సమయం ఆదా అవుతుందని అంచనా వేస్తున్నారు.అంతేకాదు ఈ దేవరపల్లి-ఖమ్మం యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవేలో టోల్ వసూలు చేసే విధానం ప్రత్యేకంగా ఉంటుంది. వానదారులు ఎంత దూరం ప్రయాణిస్తే.. అంతే టోల్ కట్టాలి. ఈ హైవేలో 11 చోట్ల మాత్రమే ఎంటర్ కావడానికి.. బయటకు ఎగ్జిట్ కావడానికి వీలుంటుంది. అందుకే ఆ 11 చోట్ల టోల్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నారు అధికారులు. ముఖ్యంగా ఏపీలో దేవరపల్లి.. తెలంగాణలోని ఖమ్మం దగ్గర టోల్‌ప్లాజాలు ఉంటాయి. వాహనదారుడు ఎక్కడ ఎంటర్ అయ్యారో టోల్‌ప్లాజా దగ్గర ఫాస్టాగ్ ద్వారా తెలుసుకుంటారు. బయటకు వచ్చేటప్పుడు ఎంత దూరం ప్రయాణించారో లెక్కిస్తారు.. ఆ మేరకే టోల్ ఫాస్టాగ్ నుంచి కట్ అవుతుంది.ఈ నేషనల్ హైవే ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా, ఏలూరు జిల్లా.. తెలంగాణలోని ఖమ్మం మీదుగా 162.10 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్నారు. అలాగే ఈ హైవే ఆంధ్రప్రదేశ్‌లో 56.88 కిలోమీటర్లు.. తెలంగాణలో 105.22 కిలోమీటర్లు ఉంది. ఈ హైవేకు సంబంధించి ఏపీలో ఉన్న నాలుగో ప్యాకేజీలో 98శాతం, ఐదో ప్యాకేజీలో 84శాతం పనుల్ని పూర్తి చేశారు అధికారులు. తెలంగాణలో మాత్రం 80% పనులు పూర్తయ్యాయి. తెలంగాణలోని ఖమ్మం దగ్గర ఉన్న మున్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు ఆరు నెలల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఏపీలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల విషయంలో ఇబ్బందులతో పనుల్లో జాప్యం జరుగుతోంది.అలాగే ఈ హైవేకు సంబంధించిన భూసేకరణ వ్యవహారం కోర్టులకు చేరడంతో అలా కూడా ఆలస్యమైంది. ఆ భూముల వ్యవహారంలో కూడా కోర్టులో కేసులు ఓ కొలిక్కి రాడంతో మిగిలిన పనుల్ని త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ ఏడాది చివరినాటికి ఈ హైవే అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ నేషనల్ హైవేపై వాహనాలు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో వెళ్లొచ్చు. అంతేకాదు ఈ హైవేలోకి ఆటోలు, ట్రాక్టర్లు, బైక్‌లకు ఎంట్రీ లేదు.. వీరు పాత హైవే మీదుగా వెళ్లొచ్చు. కేవలం లారీలు, బస్సులు, కార్లు, ఇతర భారీ వాహనాలకు మాత్రం ఎంట్రీ ఉంటుంది.

# తిరుమల శ్రీవారి చెన్నై భక్తుడిది ఎంత గొప్ప మనసు.. పేద విద్యార్థుల కోసం, ఉచితంగానే



అమరావతి : తిరుమల శ్రీవారికి తమిళనాడు భక్తుడు భారీ విరాళం అందజేశారు. టీవీఎస్ క్యాపిటల్ ఫండ్స్ సంస్థ విద్యాదాన ట్రస్టుకు రూ.51 లక్షలు విరాళంగా ఇచ్చింది. మరోవైపు, టీటీడీ జేఈవో కడప, ఒంటిమిట్ట ఆలయాల్లో అభివృద్ధి పనులను పరిశీలించారు. బాలాలయం ఏర్పాట్లు, మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, అన్నప్రసాదాల పంపిణీ పెంచాలని సూచించారు. ఈ ఆలయాల అభివృద్ధికి టీటీడీ చేస్తున్న కృషి అభినందనీయం.తిరుమల శ్రీవారిని నిత్యం దర్శించుకునే భక్తులు కానుకలు, విరాళాలను సమర్పిస్తుంటారు. తమనకు తోచిన విధంగా బంగారం, వెండి, డబ్బులు, టీటీడీ ట్రస్టులకు విరాళాలను అందజేస్తుంటారు. ఇటీవల కాలంలో టీటీడీ ట్రస్టులకు భారీగా విరాళాలు అందుతున్నాయి. తాజాగా తమిళనాడుకు చెందిన భక్తుడు టీటీడీకి భారీ విరాళాన్ని అందజేశారు. చెన్నైకు చెందిన టీవీఎస్ క్యాపిటల్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీ శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.51 లక్షలు విరాళంగా అందించింది. ఈ విరాళం చెక్కును సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ శ్రీనివాసన్‌కు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు టీటీడీ చదువు చెబుతోంది.కడప జిల్లాలోని దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం, అన్నమయ్య జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి టిటిడి జేఈవో వీరబ్రహ్మం పరిశీలించారు. కడప, ఒంటిమిట్ట ఆలయాల పరిధిలో శనివారం ఆయన వేరువేరుగా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించారు. త్వరలోజరుగనున్న బాలాలయం కోసం ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఆలయ గర్భాలయంలో, పోటు గదిలో వర్షం నీరు లీకేజీలు లేకుండా చూడాలని, విద్యుత్ పాత వైర్లు తొలగించి కొత్త వైర్లు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గర్భాలయంలో పైభాగాన ఉన్న కాలం చెల్లిన కొయ్య దంతెలను తొలగించే అంశం, ఆలయంలో అవసరమైన గ్రానైట్ పనులు,పోటు పెంపు, పీఏసీ వద్ద లిఫ్ట్ ఏర్పాటు, ఆలయం చుట్టూ రోడ్ల విస్తరణ, విలువైన వస్తువులు భద్రపరుచుకునేందుకు స్ట్రాంగ్ రూం ఏర్పాటు, భక్తులకు సౌకర్యవంతంగా పార్కింగ్, నూతన వాహన మండపం, తదితర మరమ్మతుల పనులపై నివేదిక తయారు చేయాలని అధికారులను కోరారు. పుష్కరిణి వద్ద మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పోరేషన్ అధికారులకు సూచించారు. అనంతరం ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామి వారి ఆలయం పరిసరాలలో జరుగుతున్న పనులపై జేఈవో సమీక్ష నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మరింతగా అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కళ్యాణ వేదిక వద్ద భక్తులకు కనిపించేలా శంఖు చక్రాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా ఆలయం సమీపంలో 27 నక్షత్రాలు చెట్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఒంటిమిట్ట ఆలయ పరిధిలో పెండింగ్ లో ఉన్న ఇంజనీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికపై.. ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు..



హైదరాబాద్: తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పార్టీలో వర్గపోరు నడుస్తుండగా, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు ఎన్నిక నిర్వహించాలని, 'నావాడు, నీవాడు' అనే ధోరణి వద్దని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే పార్టీకి నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. తనకు అవకాశం ఇస్తే గోరక్షణ విభాగాన్ని ఏర్పాటు చేస్తానని, హిందుత్వం కోసం పనిచేసే వారికే పదవి ఇవ్వాలని సూచించారు. రాజాసింగ్ వ్యాఖ్యలు పార్టీలోని కోల్డ్ వార్‌ను బయటపెట్టాయి.తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్షుడి నియామకంపై పార్టీలో అంతర్గత వర్గపోరు నెలకొంది. ఈ నేపథ్యంలో.. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తి పేరును అధిష్టానం ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోందని.. అయితే ఈ పదవికి బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటు వేసి ఎన్నుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 'నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం' వాటిల్లుతుందని ఆయన హైకమాండ్‌ను పరోక్షంగా హెచ్చరించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే కచ్చితంగా ఎన్నిక నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావును అధిష్టానం ఖరారు చేసిందనే వార్తలు వస్తున్న నేపథ్యంలో.. రాజాసింగ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గతంలో కూడా రాజాసింగ్ ఒక వీడియో విడుదల చేసి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నన్ను అధ్యక్షుడిగా చూడాలని చాలా మంది కార్యకర్తలు ఫోన్లు చేస్తున్నారు. అందుకే నాకో అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరుతున్నా' అని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ తనకు అవకాశం లభిస్తే, పార్టీలో గోరక్షణ విభాగాన్ని ఏర్పాటు చేస్తానని, గోరక్షణకు పాటుపడే కార్యకర్తలకు రక్షణగా నిలబడతానని హామీ ఇచ్చారు. బీజేపీ అవసరాన్ని గడపగడపకు చాటిచెబుతానని, ఎన్నికలకు ఆరు నెలల ముందే అభ్యర్థులను ప్రకటిస్తామని కూడా తెలిపారు.అధ్యక్ష పదవి ఎవరికిచ్చినా తనకు అభ్యంతరం లేదని పేర్కొంటూనే, 'వీఐపీలా ఉండే వారు కాకుండా.. హిందుత్వం కోసం పనిచేసే వ్యక్తినే నియమిస్తే బాగుంటుంది' అని పరోక్షంగా అధిష్టానానికి సూచించారు. 'రాజాసింగ్ అధ్యక్షుడు కావొద్దని అడ్డుకునే ఒక బృందం పనిచేస్తోంది' అంటూ ఆయన పార్టీలో అంతర్గత కుమ్ములాటలను బహిర్గతం చేశారు. రాజాసింగ్ వ్యాఖ్యలు తెలంగాణ బీజేపీలో నెలకొన్న కోల్డ్ వార్‌ను స్పష్టం చేస్తున్నాయి.పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో అధిష్టానం నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదనే భావన వ్యక్తమవుతోంది. నాయకత్వ నియామక ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం పార్టీ కార్యకర్తల్లో నిరుత్సాహాన్ని నింపే అవకాశం ఉంది. రాజాసింగ్ వంటి బలమైన హిందూత్వ వాది, ప్రజాదరణ ఉన్న నాయకుడి డిమాండ్లను అధిష్టానం ఎలా స్వీకరిస్తుంది.. పార్టీలో ఐక్యతను ఎలా సాధిస్తుంది అనేది చూడాలి. రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలంటే.. అందరినీ కలుపుకొని పోయే నాయకత్వం, స్పష్టమైన వ్యూహం అవసరం.

# కేరళ కొత్త డీజీపీగా ఏపీ వాసి.. ఛార్జ్ తీసుకోనున్న రవడ చంద్రశేఖర్



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి రవడ చంద్రశేఖర్, కేరళ రాష్ట్ర పోలీసు చీఫ్ (డీజీపీ)గా నియమితులయ్యారు. ఆయన జూన్ 30, 2025న రిటైర్ కానున్న షేక్ దర్వేష్ సాహెబ్ స్థానంలో ఈ పదవిని చేపట్టనున్నారు. ప్రస్తుతం ఆయన ఇంటెలిజెన్స్ బ్యూరోలో స్పెషల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందినవారు. తలస్సేరి ఏఎస్పీగా తన ఉద్యోగాన్ని ప్రారంభించిన రావాడ చంద్రశేఖర్, వయనాడ్, మలప్పురం, ఎర్నాకులం రూరల్, పాలక్కాడ్ జిల్లాల్లో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా, త్రిస్సూర్, కొచ్చి రేంజ్‌లలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డీఐజీ)గా, అలాగే తిరువనంతపురంలో పోలీస్ కమిషనర్‌గా పనిచేశారు. ఆ తర్వాత 15 సంవత్సరాలుగా ఐబీ డిప్యుటేషన్‌పై ఉన్నారు.ఆ తర్వాత కేంద్రం నుంచి డిప్యూటేషన్‌పై రప్పించిన ప్రభుత్వం రావడ చంద్రశేఖరన్‌ను క్యాబినెట్ సెక్రటేరియట్‌లో కార్యదర్శి (భద్రత)గా నియమించింది. ఇది డిజిపి పదవి కంటే మెరుగైన పదవి. అయితే, ఆయన సర్వీస్‌లో కేవలం ఒక సంవత్సరం మాత్రమే మిగిలి ఉండడంతో ఆయనకు దానిని ఎంచుకునే అవకాశం లేదని సమాచారం. అధికారికంగా కేరళ పోలీస్ చీఫ్‌గా నియమిస్తే, రాష్ట్ర డిజిపిలకు కనీసం రెండేళ్ల స్థిర పదవీకాలాన్ని తప్పనిసరి చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశానికి అనుగుణంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది.రవడ చంద్రశేఖర్‌ను డీజీపీగా ఎంపిక చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఇటీవల జరిగిన వర్చువల్ సమావేశంలో సీఎం నేతృత్వంలో జరిగిన కేరళ కేబినెట్ ఆమోదించింది. చంద్రశేఖర్‌ను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) షార్ట్‌లిస్ట్ చేసిన ముగ్గురు అభ్యర్థులలో ఒకరిగా ఎంపిక చేసింది. కాగా డిప్యూటేషన్ నుంచి వచ్చిన తర్వాత కేరళ డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తొలి వ్యక్తిగా రవడ చంద్రశేఖర్ నిలిచారు.

# టెక్నాలజియా..! వాటర్ టిన్‌లతో గోదావరిలో చేపల వేట.. చూస్తే అదుర్స్ అంటారంతే..



హైదరాబాద్: చేపలు పట్టడంలో నూతన టెక్నాలజీ వాడుతున్నారు గోదారోళ్ళు.. వలలు, గేలాలు వేసి చేపలు పట్టడం పాత పద్ధతి.. ప్లాస్టిక్ డబ్బాలతో చేపలు పట్టడం నూతన పద్ధతి.. అంటూ గోదావరిలో పెద్ద పెద్ద చేపలు పడుతూ గోదావరి ప్రాంత వాసులు అందర్నీ ఆశ్చర్య పరుస్తున్నారు.చేపలు పట్టడంలో నూతన టెక్నాలజీ వాడుతున్నారు గోదారోళ్ళు.. వలలు, గేలాలు వేసి చేపలు పట్టడం పాత పద్ధతి.. ప్లాస్టిక్ డబ్బాలతో చేపలు పట్టడం నూతన పద్ధతి.. అంటూ గోదావరిలో పెద్ద పెద్ద చేపలు పడుతూ గోదావరి ప్రాంత వాసులు అందర్నీ ఆశ్చర్య పరుస్తున్నారు. సామాన్యంగా మత్స్యకారులు సముద్రాలు, నదులు, కాలువలు, చేపలు వేటాడాలంటే పడవల్లో వెళ్ళి వలలు వేసి చేపలు పడుతుంటారు. లేదంటే ఒడ్డున ఉండి గేలాలు వేసి పడుతుంటారు.. ఇవన్నీ సర్వసాధారణం.. కానీ గోదారోళ్ళు చేపలు పట్టడంలో నూతన ట్రెండ్ అవలంభిస్తున్నారు. చేపలు ఏదైనా పాత్రలోకి ముందుకు వెళ్లడం తప్ప వెనక్కు తిరిగి రావు అన్న విషయాన్ని పసిగట్టిన పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ప్రాంత వాసులు.. చేపలు పట్టడంలో నూతన పద్దతిని ప్రారంభించారు.ప్లాస్టిక్ డబ్బాలు, వాటర్ టిన్‌లను అడుగున కట్ చేసి దానికి తాడు కట్టి.. ఆ డబ్బాలో వరి పిండి ముద్దగా చేసి పెట్టి గోదావరిలోకి విసురుతున్నారు.. అయితే.. వరిపిండి తినేందుకు డబ్బాలోకి వచ్చిన చేప వెనక్కు తిరిగి వెళ్ళలేక ముందుకు వెళ్ళలేక పోవడంతో కొట్టుకుంటుంది. అలాంటి సమయంలో.. తాడు నీటిలో ఇంకొంచె లోపలికి వెళ్తుంది.. ఈ క్రమంలోనే డబ్బాను తాడు సహాయంతో ఒడ్డుకు లాగుతున్నారు.ఈ కొత్త టెక్నాలజీలో చేపలు బాగా పడుతుండటంతో నరసాపురం గోదావరి తీరంలో.. వందలాది మంది ప్లాస్టిక్ డబ్బాలతో చేపలు పట్టేందుకు ఎగబడుతున్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో కొయింగులు జాతికి చెందిన చాపలు విరివిగా పడుతున్నాయి.. దీంతో వాటిని డబ్బాల సహాయంతో పట్టి కేజీ రూ.500 చొప్పున అమ్ముతున్నారు. ఇవి గోదావరిలో దొరకడం.. తాజాగా ఉండటం, బ్రతికున్న చేపలు దొరుకుతుండటంతో వీటిని కొనేందుకు చేపల ప్రియులు ఎగబడుతున్నారు.అంతే కాదు డబ్బాలతో చేపలు వేటను చూసేందుకు స్థానికులు ఎగబడుతున్నారు. మొత్తానికి నూతన వరవడిని సృష్టించడంలో గోదారోళ్ళు ముందు ఉంటారని నిరూపించారు నరసాపురం ప్రాంత మత్స్యకారులు.. ఏదైమైనా ఈ టెక్నాలజీ అదుర్స్ అంటున్నారు..

# గత ఎన్నికల కోసం 16 ఎకరాలు అమ్మాను.. నా దగ్గర 500 ఎకరాల భూమి ఉంది: కొండా మురళి



హైదరాబాద్: ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు తీవ్రరూపం దాల్చాయి. మంత్రి కొండా సురేఖ దంపతులు ఒక వర్గంగా.. మిగిలిన ఎమ్మెల్యేలు మరో వర్గంగా విడిపోయి పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో.. కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో తాము రూ. 70 కోట్లు ఖర్చు చేశామని, తనకున్న 500 ఎకరాల భూమిలో 16 ఎకరాలు అమ్మి ఈ నిధులను సమకూర్చుకున్నానని ఆయన వెల్లడించారు.%ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ రాజకీయాలు ఇప్పుడు అంతర్గత వర్గపోరుతో రగులుకుంటున్నాయి. ఓ వైపు మంత్రి కొండా సురేఖ దంపతులు , మరో వైపు ఇతర పార్టీ ఎమ్మెల్యేలు పరస్పర విమర్శలతో రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చేసిన సంచలన వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర చర్చకు దారి తీశాయి. తనకు 500 ఎకరాల భూమి ఉందని.. గత ఎన్నికల కోసం ఏకంగా రూ. 70 కోట్లు ఖర్చు పెట్టి గెలిచామని ఆయన బహిరంగంగా ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు వరంగల్ కాంగ్రెస్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.ఆదివారం వరంగల్‌లో జరిగిన ఆర్యవైశ్య సంఘం కార్యక్రమంలో పాల్గొన్న కొండా మురళి మాట్లాడుతూ.. తాను ఎవరి దగ్గరా డబ్బు తీసుకోనని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు 16 ఎకరాలు అమ్మానని వెల్లడించారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఉన్నత వర్గాలతోనే పోటీ పడ్డానని.. వాసవి కన్యక పరమేశ్వరీ సాక్షిగా చెబుతున్నా నాకు ఎవరి పైసా అవసరం లేదు. నేను ఎవరినీ ఇబ్బంది పెట్టలేదు.. అలాగే, నేను ఎవరికీ భయపడను" అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొండా దంపతుల రాజకీయ వ్యవహారాలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.గత కొద్ది రోజులుగా కొండా దంపతుల రాజకీయ వైఖరిపై ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొండా మురళి వ్యాఖ్యలపై ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇటీవల పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో.. ఆయన ఇటీవల గాంధీభవన్‌లో పీసీసీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో గాంధీభవన్‌కు తరలివచ్చిన కొండా మురళి, క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ముందు ఆరు పేజీల లేఖను సమర్పించి వివరణ ఇచ్చారు.ఎన్నికల కోసం రూ.70 కోట్లు ఖర్చు చేశాను.. 16 ఎకరాలు అమ్మాను.. కొండా మురళి..అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తన వ్యాఖ్యలపై మల్లు రవికి వివరణ ఇచ్చానని, కాంగ్రెస్ నేతలంటే తనకు గౌరవం ఉందని తెలిపారు. కొందరు నేతలపై చేసిన వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దని కోరారు. కార్యకర్తలను పట్టించుకోవాలని మాత్రమే తాను కోరానని వివరించారు. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం కావాలని, బీసీలకు మేలు జరగాలని 40 ఏళ్లుగా పోరాటం చేస్తున్నానని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనే తపన తమ అందరిలో ఉందని పేర్కొన్నారు. మొత్తానికి, కొండా మురళి వ్యాఖ్యలు.. వాటిపై పార్టీలో జరుగుతున్న చర్చలు, క్రమశిక్షణ కమిటీ విచారణ వరంగల్ కాంగ్రెస్ రాజకీయాన్ని తీవ్ర చర్చనీయాంశంగా మార్చాయి.

# ఇకపై అంతరిక్షం నుంచే సైనిక ఆపరేషన్లు.. మరో 4 ఏళ్లలో 52 డిఫెన్స్ శాటిలైట్లు!

న్యూఢిల్లీ : ఉపగ్రహ నిఘాతో పాటు ఆపరేషన్



సమయంలో కచ్చితమైన మ్యాపింగ్ చేయడంలో భారత శాటిలైట్లు కీలక పాత్ర పోషించాయి. ఈ పరిస్థితుల్లో భారత్ భవిష్యత్తు రక్షణ అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరో 52 డిఫెన్స్ శాటిలైట్లను సిద్ధం చేస్తోంది. ఈ కార్యక్రమం ఇప్పుడు ఊపందుకుంది. అలాగే సమగ్రమైన 'సైనిక అంతరిక్ష సిద్ధాంతం' కూడా చివరి దశలో ఉంది. 'స్పేస్ బేస్డ్ సర్వైలెన్స్' కార్యక్రమం మూడవ దశను ప్రధానమంత్రి నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ గత సంవత్సరం అక్టోబర్‌లో ఆమోదించింది. ఇందులో మొత్తం 52 ఉపగ్రహాలను రూ. 26,968 కోట్ల వ్యయంతో తయారు చేసి ప్రయోగించాలని నిర్ణయించారు. వీటిలో 21 ఉపగ్రహాలను ఇస్రో తయారు చేయగా, 31 ఉపగ్రహాల తయారీ పనిని మూడు ప్రైవేట్ కంపెనీలకు అప్పగించారు.మొదటి ఉపగ్రహం ఏప్రిల్ 2026 నాటికి ప్రయోగించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. 2029 చివరి నాటికి మొత్తం 52 ఉపగ్రహాలన్నీ అంతరిక్షంలోకి చేరుకుంటాయి. ఈ ప్రాజెక్ట్ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ (ఐడిఎస్) ఆధ్వర్యంలోని డిఫెన్స్ స్పేస్ ఏజెన్సీ (డిఎస్ఎ) పర్యవేక్షణలో పూర్తవుతుంది.కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఉపగ్రహాలను తక్కువ సమయంలో తక్కువ ఎత్తులోని భూకక్ష్య (లియో, జియోస్టేషనరీ కక్ష్యకు త్వరగా పంపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. చైనా, పాకిస్తాన్‌లోని పెద్ద ప్రాంతాలను తక్కువ సమయంలో పదే పదే పర్యవేక్షించగలిగేలా పనిని వేగవంతం చేయాలని ప్రైవేట్ కంపెనీలకు ఇప్పటికే సూచనలు అందాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌లో సైనిక కార్యకలాపాలను పర్యవేక్షించడానికి భారతదేశం కార్టోసాట్ వంటి దేశీయ ఉపగ్రహాలను, విదేశీ వాణిజ్య ఉపగ్రహాలను ఉపయోగించింది. 52 ఉపగ్రహాల ఈ కొత్త శ్రేణి మన ఊడా(అబ్జర్వ్, ఓరియంట్, డిసైడ్, యాక్ట్) లూప్‌ను మరింత వేగవంతం చేస్తుంది.భారత వైమానిక దళం మూడు హై-ఆల్టిట్యూడ్ ప్లాట్‌ఫామ్ సిస్టమ్ విమానాలను కొనుగోలు చేయడానికి కూడా సన్నాహాలు చేస్తోంది. ఇవి స్ట్రాటో ఆవరణలో దీర్ఘకాలిక నిఘా నిఘా మిషన్లపై పనిచేసే పైలట్‌లెస్ విమానాలు.మరోవైపు, చైనా అంతరిక్షంలో తన బలాన్ని నిరంతరం పెంచుకుంటోంది. 2010లో కేవలం 36 ఉపగ్రహాలతో ప్రారంభమైన చైనా సైనిక అంతరిక్ష కార్యక్రమం 2024 నాటికి 1,000 కంటే ఎక్కువ ఉపగ్రహాలను చేరుకుంది. వీటిలో 360 ఉపగ్రహాలు ప్రత్యక్ష నిఘాతో పాటు నిఘా కార్యకలాపాల కోసం నిరంతరం పనిచేస్తున్నాయి. గత సంవత్సరం పిఎల్ఎ ఏరోస్పేస్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఆధునిక యుద్ధంలో అంతరిక్షాన్ని 'అంతిమ హై గ్రౌండ్'గా పరిగణిస్తున్నట్లు చైనా స్పష్టం చేసింది.చైనా ఉపగ్రహాలు ఇప్పుడు లియోలో డాగ్‌ఫైటింగ్ వంటి సంక్లిష్టమైన యుద్ధ వ్యూహాలను కూడా అభ్యసిస్తున్నాయి. తద్వారా శత్రు అంతరిక్ష ఆస్తులను ట్రాక్ చేసి నాశనం చేయవచ్చు. భారతదేశం ఇప్పుడు తన సైనిక నిఘా సామర్థ్యాలకు కొత్త కవచాన్ని అందించడంలో నిమగ్నమై ఉండటానికి ఇదే కారణం. ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారతదేశం అంతరిక్ష రంగంలో వేగంగా వేస్తున్న అడుగులు భవిష్యత్తులో చైనా-పాకిస్తాన్ వంటి ప్రత్యర్థులను ఎదుర్కోవడంలో గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయి.

# 3 నెలల రేషన్ తీసుకోని వారికి బ్యాడ్‌న్యూస్.. అనర్హులుగా గుర్తించేందుకు కసరత్తు..!

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలక సంస్కరణలు చేపట్టింది. రేషన్ బియ్యం తీసుకోని వారిని అనర్హులుగా గుర్తించి, వారి వివరాలను కేంద్రానికి నివేదించింది. మంచిర్యాల జిల్లాలో 1,216 మంది లబ్ధిదారులు అనర్హులుగా తేలారు. దీని ద్వారా వనరుల దుర్వినియోగాన్ని అరికట్టి, అర్హులకు మాత్రమే ప్రయోజనాలు చేరేలా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చర్యల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకతను పెంచనున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు కీలక చర్యలు చేపట్టింది. ముఖ్యంగా.. రేషన్ బియ్యం తీసుకోని లబ్ధిదారులను గుర్తించి.. వారి వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో.. జిల్లా అధికారులు, రెవెన్యూ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి, అనర్హులను గుర్తించారు. సన్నబియ్యం పంపిణీ చేస్తున్నప్పటికీ.. కొంతమంది కార్డుదారులు చౌకధరల సరుకులు తీసుకోవడం లేదని ఈ సర్వేలో వెల్లడైందిఈ సర్వేలో భాగంగా.. మంచిర్యాల జిల్లాలో 1,216 మంది లబ్ధిదారులను అనర్హులుగా గుర్తించారు. వీరికి సంబంధించిన సమగ్ర వివరాలను జిల్లా అధికారులు కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు. కేంద్రం నుంచి వచ్చే ఆదేశాల ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఈ చర్య ద్వారా వనరుల దుర్వినియోగాన్ని అరికట్టి.. అర్హులైన వారికి మాత్రమే ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా చూడటం లక్ష్యం.మంచిర్యాల జిల్లాలో



ప్రస్తుతం 2.23 లక్షల పైచిలుకు రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డుదారులకు ప్రభుత్వం నెలకు 4,173 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తుంది. ఇటీవల.. మూడు మాసాలకు సంబంధించిన కోటా, అంటే 12,518 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని డీలర్లు పంపిణీ చేశారు. ఈ పంపిణీ ప్రక్రియలో భాగంగా.. 1,216 మంది రేషన్ కార్డుదారులు బియ్యం తీసుకోలేదని గుర్తించారు. సగటున ఒక్కో రేషన్ కార్డులో నలుగురు సభ్యులు ఉన్నారని పరిగణనలోకి తీసుకుంటే.. దాదాపు 4,864 మంది ప్రజలు ఈ పంపిణీ వ్యవస్థ నుంచి ప్రయోజనం పొందడం లేదని తెలుస్తోంది. ఈ గుర్తించిన అనర్హులకు పంపిణీ చేసే బియ్యం కేటాయింపులను అధికారులు త్వరలో నిలిపివేయనున్నారు.ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యలు ప్రజా పంపిణీ వ్యవస్థలో సంస్కరణల అవసరాన్ని చెబుతున్నాయి. ఒకవైపు అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ ధరలకు నిత్యావసర సరుకులను అందించడం లక్ష్యం కాగా.. మరోవైపు అనర్హులు లేదా అవసరం లేని వారు వీటిని పొందకుండా నిరోధించడం కూడా అంతే ముఖ్యం. దీనివల్ల ప్రభుత్వ వనరులు ఆదా అవుతాయి. దీని వల్ల నిజమైన పేదలకు మరింత సహాయం అందించడానికి అవకాశం లభిస్తుంది.అయితే.. ఈ ప్రక్రియలో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. అనర్హుల గుర్తింపులో మానవ తప్పిదాలు జరగకుండా, నిజంగా అవసరమైన వారు ప్రయోజనాలను కోల్పోకుండా చూసుకోవడం అధికారులకు కీలకం. బయోమెట్రిక్ ప్రామాణీకరణ, డిజిటలైజేషన్ వంటి సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా ఈ ప్రక్రియను మరింత పారదర్శకంగా మార్చవచ్చు. ఈ పథకం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంచి, మెరుగైన సేవలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇదిలా ఉండగా.. నేటితో 3 నెలల రేషన్ తీసుకునే గడువు ముగియనుంది. ఇప్పటికే జూన్ 15 వరకు విధించిన గడువును.. జూన్ 30 వరకు పెంచగా.. రేషన్ తీసుకోని వారి కోసం ఈ గడువును మళ్లీ పెంచుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది.

# Resurgent fundamentalism in Bangladesh

Fundamentalist groups in Bangladesh are positioning to enter Parliament through street mobilisation and polarising rhetoric — posing serious threat to the country's minority rights and secular governanceMilitant fundamentalist Islamist parties and organisations are growing and becoming more strident in Bangladesh under the interim Government headed by Chief Advisor Muhammad Yunus. They hold processions, demonstrations and mega rallies.The Hefazat-e-Islam Bangladesh's massive gathering in Dhaka on May 3, 2025, is an example. They are gearing up to contest the country's 13th general elections which seem likely to be held in February. According to a report by Salman Tareque Sakil published in the Dhaka Tribune on June 25, 2025, under the heading "Five religious parties on path to electoral compromise," the Islami Andolan Bangladesh (IAB), Khilafat Majlish (KM), Bangladesh Khilafat Majlish (BKM), Jamiat Ulama-e-Islam (JUeI) and Nezam-e-Islam (NI), have formed a liaison committee to push unity among themselves in the context of the forthcoming elections. What form electoral cooperation among the five will take — whether the Bangladesh Jamaat-e-Islami (Jamaat) will be a part of it — remains undecided. The JUeI's secretary general, Maulana Manjurul Islam Afendi, told Sakil on June 24, 2025, "We have taken the initiative to make the five Islamic parties float one candidate and one ballot box. That initiative is ongoing. The entire process has not been officially finalised yet." He had added, "We have formed a liaison committee. There has been no clear decision on the election process. There are differences of opinion on how we will unite, where we will all go together, whether we will join a large alliance. This is where we are."A number of things are not clear. According to the Dhaka Tribune's report, the Jamaat, which opposed the Liberation War in 1971, has not been included in this probable electoral compromise.Nor are the five parties ready to say definitively whether it will be part of it. But then the electoral impact of a successful alliance between the five Islamist parties and the Jamaat may not be earth-shaking. Even if one ignores the outcomes of the 2024, 2018 and 2014 elections which were allegedly rigged, the results of four preceding elections are revealing. The Jamaat won 18 of the 300 parliamentary seats and 12.13 per cent of the votes polled in 1991. The corresponding figures for the elections in 1996, 2001 and 2008 are three seats and 8.6 per cent, 17 seats and 4.28 per cent, and two seats and 4.70 per cent. It had an alliance with the Bangladesh Nationalist Party in 2001 and 2008. The figures for the Islami Oikya Jote were: one seat and 0.79 per cent in 1991, one seat and 1.09 per cent in 1996 and one seat and 0.68 per cent in 2001. It did not get a single seat in 2008 and received 0.15 per cent of the votes. Even if the Islamist parties do significantly better in the next elections, they can only hope to get a toehold as a junior partner in a coalition Government to be formed.The danger lies in their trying to impose their agenda through intimidation and violence, as the Jamaat had done when it was a part of a coalition Government with the BNP from 2001 to 2006. The question arises: what is the agenda of the Islamist parties? An AFP report published in the Dhaka Tribune of May 3, 2025, under the heading "Influential Islamists promise sharia as they ready for polls," quotes Muhammad Mamunul Haque, BKM's ameer, as saying, "We will implement sharia," and adding, "Everything will be guided by the Koran." A look at what Islamist parties and organisations are doing in Bangladesh now gives an idea of what will happen under their rule. The AFP report states, "Islamists have demanded an end to a swath of activities, including cultural events deemed "anti-Islamic" — from music to theatre festivals, women's football matches and kite-flying celebrations." A report by Mujib Mashal and Saif Hasnat, datelined April 1, 2025, and published in The New York Times, states, "As Bangladesh tries to rebuild its democracy and chart a new future for its 175 million people, a streak of Islamist extremism that had long lurked beneath the country's secular facade is bubbling to the surface." It added, "In interviews, representatives of several Islamist parties and organisations — some of which had previously been banned — made clear that they were working to push Bangladesh in a more fundamentalist direction, a shift that has been little noticed outside the country."Women's rights are among the main targets. Islamist fundamentalists have viciously attacked forward-looking recommendations of the Women Affairs Reforms Commission, such as recognising forced sex within marriage as rape under the criminal code and ensuring the labour rights and dignity of sex workers by amending the country's labour laws. A report bylined Tribune Report and published in the Dhaka Tribune of April 30, 2025, under the heading "Islamic parties reject proposals of the Women Reform Commission" quoted Mamunnul Haque, KM's secretary-general as saying, "We make a clear appeal: grant women their just rights. Do not push them into prostitution or turn mothers into symbols of disgrace." Dr Shafiqur Rahaman, Jamaat's ameer, said, "We reject the commission outright as it stands against the values and laws of Allah and the thoughts and beliefs of the nation."There is resistance from a section of the civil society and the media. An editorial in the Dhaka Tribune of February 22, 2025, stated, "Time and again, the interim Government has proven itself utterly incapable when it comes to reining in extremists who now feel emboldened to carry out their intolerant and regressive agendas — not only has the void in comprehensive law enforcement paved the way to a sharp rise in crime, but it now appears the threat of agitating extremists is also an element that must be dealt with." The same paper had said in another editorial on March 20, 2025, "While the overwhelming majority of Bangladesh still subscribes to communal harmony, the void in law enforcement has certainly resulted in fringe right-wing groups trying to make their presence known." It added, "The onus, then, lands squarely on the interim Government to call a spade a spade and brand such groups for what they are: Extremists." Six women, including three leaders of the National Citizen Committee sent, through their lawyer, a legal notice on May 5, 2025, demanding an explanation within seven days from the Hefazat for using abusive language against members of the Women Affairs Reform Commission.There have been civil society protests on a number of other issues as well. And the interim Government? If it has taken any action against Islamist fundamentalists for their relentless persecution of Hindus and the destruction of their temples, homes and businesses, it is of a special kind whose results are not visible.The same applies in the case of those disrupting sporting events and cultural performances. Rather, it is doing other things. According to a BSS report published on February 28, 2025, in the Dhaka Tribune under the heading "Khalid: Govt takes diverse initiatives to promote Islamic culture, values," the Religious Affairs Adviser, Dr AFM Khalid Hossain, said while speaking as a chief guest at an event in Dhaka, that the Government was undertaking various initiatives to promote

# Trump's Quest for a Nobel: A Deal Too Far?

Now, in a move that has sparked both disbelief and debate, US President Donald Trump is aggressively lobbying for the Nobel Peace Prize. But can a figure as polarising as Trump ever align with the Nobel's spirit?Alfred Nobel's will (1895) established the foundational principle of the prize "for the greatest benefit to humankind". Specifically, the famous will mandates the Nobel Peace Prize to be bestowed on someone who "shall have done the most or the best work for fraternity between nations, the abolition or reduction of standing armies and the holding and promotion of peace congresses".It is a tall ask, and it has therefore been given to achievers like Martin Luther King, Nelson Mandela, Kofi Annan etc., who have shaped the destiny of societies across the world.However, like all awards, it has had its share of questionable winners like Henry Kissinger (who oversaw US bombings in Laos and Cambodia, after the award), Menachem Begin (who was involved in activities like Irgun bombings), Abiy Ahmed (who subsequently participated in a brutal civil war) etc.Equally contentious has been the track record of certain denials of the Nobel Peace Prize to luminaries like Mahatma Gandhi (ostensibly owing to technicalities) or Eleanor Roosevelt — or even an odd case of Vietnamese Le Duc Tho, who refused to accept the Prize, as peace had not been established in Vietnam, conclusively.But all said and done, it remains the most coveted award that carries global heft and credibility, odd derelictions notwithstanding. Now there is a case of an individual making a brazen pitch for a Nobel Peace Prize for himself — i.e, American President Donald Trump. His plea that he was a deserving candidate for "doing great things" has been met with incredulous guffaws — even support.Trump's conviction is based on the precedence of four previous Presidents of the USA — i.e, Theodore Roosevelt (for mediating the Treaty of Portsmouth between Russia and Japan), Woodrow Wilson (for ending World War I and founding of League of Nations), Jimmy Carter (for yeoman services in advancing democracy, human rights and global conflict resolutions, post-retirement), and Barack Obama (for promoting nuclear non-proliferation).This has emboldened Trump to re-posit the long-standing case (as he believes) of the Abraham Accords and summit diplomacy with Kim Jong-Un from his previous tenure, to what he believes has been a continuation of stellar performances in his second tenure. But he senses a bias in the Nobel Committee, as he expressed his frustration by saying, "No, I won't get a Nobel Peace Prize no matter what I do, including Russia/Ukraine, and Israel/Iran, whatever those outcomes may be, but the people know, and that's all that matters to me." He has unabashedly added ostensible mediation in the four-day India–Pakistan standoff to buttress his claim. But the truth is that none of the claims of having "mediated successfully" have proven to be sustainable or attributable to him personally. If anything, the motor-mouth has been a major global disruptor and hardly a beacon for "best work for fraternity between nations".Further, Trump's unilateral approach towards reneging on the crucial Iran Nuclear Deal, the UN Human Rights Council, or withdrawal from the Paris Climate Accord has had a dangerously destabilising impact across the board. Added to the questionable track record is the obvious falling short of the Nobel spirit when a nominee actively propagates and beseeches his fitment for the Prize. At the end of the day, the author (that too, ghostwritten) of The Art of the Deal, who thrives on his businessman's transactional nature, does not perhaps understand that the ethos and spirit of the Nobel Prize is holistic and does not preclude human rights, sufferings, and diminishments accompanying the so-called sovereign "Deals" and "Agreements" that Trump boasts of.The jury evaluating the suitability of a nominee like Trump cannot ignore his inglorious track record, including acts like separating migrant families, brutal handling of public protests, and his other incendiary comments. Trump is the first former US President convicted of a felony and is infamously called by monikers like "Insurrectionist-in-Chief", "The twice-impeached President", "Grifter-in-Chief" etc., and with that sort of polarising public perception — the only practical recourse left to someone like Trump is through coercive demands or threats to the Norwegian Nobel Committee itself!Towards the same, Trump has left no major pulpit or opportunity to stake a personal claim — however hankering, inelegant, and undignified it looks. Proposing his name for the Nobel are a bunch of extreme right-wing politicians and now joined in the "cause" by the Pakistani Field Marshal Asim Munir. The Nobel Committee is already under a lot of flak for its past choices, and therefore someone like Trump could be the death knell for the award.Peace laureates must be seen as inclusive leaders, champions of democracy and human rights per se, besides championing their specific cause or people. Whereas Trump has patently pooh-poohed legality, constitutionality, and ideals of democracy — besides peddling misinformation and polarisation as a means to divide and rule.When compared to a former awardee of the Nobel Peace Prize like the statesman Nelson Mandela, who stood for forgiveness, moral endurance, inclusivity, and social justice — the contrasting and jarring narrative à la Trump is about "Deals", deterrence, and personal achievements! There is a reason why Trump cannot be Gandhi (who didn't get the Prize), Mandela, or even Barack Obama (who has a lot to justify). The businessman struggles to comprehend that recognition cannot be bought — it has to be earned.



# Who Will Be New BJP Chief? Deadlock Between BJP-RSS Continues

The BJP and RSS are at a standstill over selecting a new national president. This decision might be influenced by discussions at the upcoming RSS meeting in Delhi. Senior BJP leaders anticipate that the new president will initiate significant changes within the party.JP Nadda's term as BJP chief ended in January 2023, but his tenure was extended until June 2024 to guide the party through the Lok Sabha elections. Insiders suggest that appointing a working president in June could have sent a clear signal, similar to when Amit Shah was still party chief, and JP Nadda was named working president before his formal elevation in January 2020.The RSS has communicated its criteria for the next president to the BJP's top brass. They emphasise that the leader should be organisationally strong without focusing on political messaging through their appointment. The RSS also desires an overhaul within the government alongside organisational changes.A crucial RSS meeting, Akhil Bharatiya Prant Pracharak Baithak, is scheduled in Delhi from July 4 to 6. It will be attended by RSS chief Mohan Bhagwat, general secretary Dattatreya Hosabale, and all six joint general secretaries. Sources indicate that BJP leadership might discuss with RSS functionaries during this meeting to potentially finalise the next party chief.The BJP aims to complete state-level appointments first, especially in key states like Uttar Pradesh, Gujarat, Madhya Pradesh, Karnataka, Maharashtra, and West Bengal. This approach is intended to convey internal consensus before deciding on national leadership.In Uttar Pradesh, caste equations complicate the selec tion process. Discussions have occurred between Defence Minister Rajnath Singh and Chief Minister



Yogi Adityanath regarding potential candidates. Suggestions for Dalit and OBC faces have been sought, but Amit Shah and Prime Minister Narendra Modi will make the final decision.

## Operation Sindoor Sparks Political Storm After Defence Official's Revelations




India's recently launched Operation Sindoor, in response to the terror attack in Pahalgam, has become the centre of a growing political controversy following remarks by a senior defence official. Captain Shiv Kumar, India's Defence Attaché to Indonesia, revealed during a seminar that political constraints hindered the Indian Air Force from targeting Pakistani military installations and air defences during the operation's initial phase.Captain Kumar's statement, made on June 10 at an Indonesian university, has prompted sharp criticism from opposition leaders, particularly the Congress party. His assertion that India suffered aircraft losses due to these political restrictions marks the first public attribution of operational setbacks to such constraints by a government representative.Reacting strongly, Congress General Secretary Jairam Ramesh accused the BJP-led government of misleading the public and failing to be transparent about key aspects of Operation Sindoor. In a post on X (formerly Twitter), Ramesh demanded to know why Prime Minister Narendra Modi has not convened an all-party meeting or called for a special Parliament session to clarify the government's stance and decision-making process."This is not an isolated incident," Ramesh said, referring to previous revelations by the Chief of Defence Staff at a defence summit in Singapore. "Why is the government avoiding a national dialogue on matters of such strategic importance?"Captain Kumar's remarks have opened a broader debate on the balance between military autonomy and political oversight in critical defence operations. According to his statement, the imposed constraints prevented the Indian Air Force from neutralising Pakistani air defences, leading to avoidable losses. The strategic implications of these limitations are now under scrutiny, both within defence circles and across political lines.Opposition parties argue that such constraints, if confirmed, may have compromised the effectiveness of India's military response and demand full disclosure from the government.The controversy underscores the pressing need for greater transparency and bipartisan engagement in matters of national security. Analysts believe that without open communication between the government and opposition, public trust in military operations could be undermined.As pressure mounts, the government has yet to issue an official response to Captain Kumar's statements or the Congress party's demands. With Parliament's next session approaching, the issue is expected to dominate political discourse in the coming weeks.

## Ladakh Declares 52 Border Villages Along ALC as Reserved Areas



Fifty-two villages along the Actual Line of Control (ALC) have been declared reserved by the administration of the Union Territory of Ladakh to enable residents of these identified areas to avail reservation benefits in recruitment and other sectors, a notification issued on Sunday said.

The Ladakh administration has achieved yet another milestone with the issuance of an official notification declaring specific areas as adjoining the Actual Line of Control under the provisions of the Jammu and Kashmir Reservation Act, 2004, as amended by the Ladakh Reservation (Amendment) Regulation, 2025, an official spokesperson said.As per the notification, this includes 18 revenue villages in Leh district situated along the Line of Control (LoC) and Line of Actual Control (LAC), and 34 revenue villages in Kargil district situated along the LoC.This declaration will enable residents of these identified areas to avail reservation benefits as specified in the amended Ladakh Reservation Rules, it said.The declaration follows a structured process initiated by the administration through a one-member Commission under the chairmanship of Justice Bansi Lal Bhat, a former judge of the High Court of Jammu and Kashmir and Ladakh.

Ramaphosa Dares to Bet Trump -‘No Genocide’: Shocking LIVE Evidence Leave Him Silent in Front of All

The Commission was tasked with identifying areas, villages and hamlets adjoining the ALC in Ladakh for reservation benefits under the Act, the spokesperson said.

The Commission submitted its final report to the administration in December 2024.An internal committee constituted to examine the Commission's findings reviewed and recommended acceptance of the identified areas listed in the schedule to the report, he said.Based on these recommendations, the administration has officially accepted and declared the areas, villages and hamlets listed in the report as areas along the ALC for the purpose of reservation under the Act.

## Tamil Nadu: Newlywed Bride Commits Suicide Over Dowry Demand



In the serene town of Tiruppur, a profound silence now envelops the home of Annadurai, a garment businessman. His daughter, Ridhanya, aged 27, is no longer with them. Her departure wasn't due to illness or accident but because she couldn't bear the cruelty masked as marriage any longer.Ridhanya's family, shattered by her loss, gathered outside the government hospital while her body underwent post-mortem. Their grief soon turned into anger as her messages became public. The police acted swiftly, arresting her husband Kavin Kumar and his parents, Eswaramoorthy and Chithradevi. They face charges related to dowry harassment and abetment to suicide.Before taking her life, Ridhanya sent seven WhatsApp audio messages to her father. Each message was filled with pain and sorrow. Her voice quivered as she apologised for the decision she was about to make. "I don't want to be a burden to you all my life," she expressed. "They are assaulting me mentally, while he is torturing me physically."In another message, she conveyed her despair: "Everyone wants me to compromise... they say life is like this. But no one can understand what I'm going through." She felt trapped by societal expectations that demanded endurance and a marriage devoid of love. Her final words to her father still resonate: "You and mom are my world. Until my last breath, you've been my hope... but I hurt you badly. I'm sorry, father. Everything is over. I'm leaving."Ridhanya's tragic story isn't unique in India. Many women suffer silently in marriages burdened by dowry demands and abuse each year. Despite laws against dowry, enforcement remains weak, and domestic violence stigma continues to silence many victims.On the day of her death, Ridhanya left home saying she was visiting Mondipalayam temple. However, her journey ended tragically in a parked car where she consumed pesticide tablets. When found lifeless with foam at her mouth, it told the story her lips could no longer share.Just three months prior, Ridhanya had entered what should have been a joyful new chapter with Kavin Kumar in April. The wedding was grand with 100 sovereigns of gold and a ?70-lakh Volvo car as dowry gifts. Yet behind these lavish offerings lay manipulation and abuse.Ridhanya refused to remain silent even in her final moments; her recorded words now serve as an urgent call for action from families and society alike: listen more closely; believe those who speak out; protect those who need it most.No daughter should ever feel compelled to say: "I don't like this life; I'm leaving." Her story urges us all towards change so that others may find hope instead of despair within their lives.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










# రంగంలోకి మాజీ లెజెండ్.. కొత్త వ్యూహంతో పాకిస్థాన్!



పాకిస్తాన్ క్రికెట్ జట్టు ప్రదర్శన చాలా కాలంగా పేలవంగా ఉంది. జట్టు నిరంతరం ఓటమిని ఎదుర్కొంటోంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు డబ్ల్యూటీసీ 2025-27 కొత్త సైకిల్‌ను దృష్టిలో ఉంచుకుని ఒక కీలక మార్పు చేసింది. బోర్డు అజహర్ మహమూద్‌ను పాకిస్థాన్ టెస్ట్ క్రికెట్ జట్టు తాత్కాలిక హెడ్ కోచ్‌గా నియమించింది. జాతీయ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా పనిచేసిన అజహర్ మహమూద్.. చాలా కాలంగా జట్టు వ్యూహాత్మక కోర్ బృందంలో కీలక సభ్యుడిగా ఉన్నారు. అజహర్ మహమూద్ పాకిస్థాన్ టెస్ట్ జట్టును ఉన్నత స్థాయికి తీసుకువెళ్తాడని.. ఆయన నాయకత్వంలో జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ 2025-27 సైకిల్‌లో బాగా రాణిస్తుందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు విశ్వసిస్తోంది. ఆయన కౌంటీ ఛాంపియన్‌షిప్ రికార్డు బాగానే ఉంది. అజహర్ మహమూద్ నాయకత్వంలోని జట్టు 2 టైటిళ్లను గెలుచుకుంది. ఆయన కూతురు కూడా ఇంగ్లండ్‌లోని క్లబ్‌లో క్రికెట్ ఆడుతున్నారు.

**అజహర్ మహమూద్ ఎవరు?**

50 ఏళ్ల అజహర్ మహమూద్ పాకిస్థాన్ క్రికెట్ జట్టు మాజీ క్రికెటర్. అజహర్ మహమూద్ టెస్ట్ కెరీర్ 4 సంవత్సరాలు, వన్డే కెరీర్ 11 సంవత్సరాలు కొనసాగింది. అజహర్ మహమూద్ 2003లో ఎబా ఖురేషీని వివాహం చేసుకున్నాడు. వీరిద్దరూ 1999 ప్రపంచకప్ సమయంలో కలుసుకున్నారు. అజహర్ మహమూద్ భార్య ఎబా ఖురేషీ బ్రిటీష్ పౌరురాలు. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారి కుమార్తె ఇనా ఇంగ్లాండ్ మహిళా క్లబ్ సర్రే తరపున క్రికెట్ ఆడుతకుంది. అజహర్ స్వయంగా తన కుమార్తెకు క్రికెట్ శిక్షణ ఇచ్చాడు.

**అజహర్ మహమూద్ క్రికెట్ కెరీర్**

అజహర్ మహమూద్ 1975 ఫిబ్రవరి 28న రావల్పిండిలో జన్మించాడు. అజహర్ ఆల్‌రౌండర్ కావడం గమనార్హం. అజహర్ మహమూద్ 1996లో అంతర్జాతీయ క్రికెట్‌లో వన్డేల్లో అరంగేట్రం చేశాడు. ఒక సంవత్సరం తర్వాత 1997లో టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. అజహర్ మహమూద్ టెస్ట్ కెరీర్ 4 సంవత్సరాలు, వన్డే కెరీర్ 11 సంవత్సరాలు కొనసాగింది. అజహర్ మహమూద్ 21 టెస్టులు, 143 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో వరుసగా 39, 123 వికెట్లు పడగొట్టాడు. వన్డేలలో 3 సార్లు 5 వికెట్ హాల్ సాధించాడు

# 41 ఏళ్ల ఫాఫ్ డుప్లెసిస్ విధ్వంసం.. టెక్సాస్ సూపర్ కింగ్స్‌దే విజయం

మేజర్ లీగ్ క్రికెట్ 2025లో భాగంగా డల్లాస్ వేదికగా ముంబై ఇండియన్స్ న్యూయార్క్, టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్ లో టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టు 39 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 223 పరుగులు చేసింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్(103) రికార్డు శతకాన్ని సాధించాడు. ఫాఫ్ డుప్లెసిస్ 53 బంతుల్లో 194.34 స్ట్రైక్ రేట్‌తో 103 పరుగులు చేశారు. ఈ విధ్వంసకర ఇన్నింగ్స్‌లో ఫాఫ్ డుప్లెసిస్ 9 సిక్సర్లు, 5 ఫోర్లు బాదాడు. ఫాఫ్ డుప్లెసిస్ మేజర్ లీగ్ క్రికెట్‌లో ఒక రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.ముంబై ఇండియన్స్ న్యూయార్క్ కెప్టెన్ నికోలస్ పూరన్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. కానీ టెక్సాస్ సూపర్ కింగ్స్ వారి నిర్ణయాన్ని తప్పు అని నిరూపించింది. 3 పరుగులకే తొలి వికెట్ పడిపోయిన తర్వాత కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ మెరుపు వేగంతో బ్యాటింగ్ ప్రారంభించి 103 పరుగులు చేశాడు. మేజర్ లీగ్ క్రికెట్‌లో అత్యధిక శతకాలు సాధించిన బ్యాటర్‌గా ఫాఫ్ డుప్లెసిస్ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ సెంచరీ మేజర్ లీగ్ క్రికెట్ లీగ్‌లో ఫాఫ్ డుప్లెసిస్‌కు మూడో శతకం కావడం గమనార్హం.ఫాఫ్ డుప్లెసిస్ జులై 13న తన 41వ పుట్టినరోజు జరుపుకోనున్నాడు. ఈ వయసులో ఫాఫ్ డుప్లెసిస్ ఈ విధ్వంసకర ఇన్నింగ్స్‌ను చూసి అందరూ ప్రశంసిస్తున్నారు. ఇది ఈ సీజన్‌లో ఫాఫ్ డుప్లెసిస్ రెండో శతకం. ఒక సెంచరీ 2024లో సాధించాడు. డుప్లెసిస్ ఇప్పటి వరకు మేజర్ లీగ్ క్రికెట్‌లో 22 మ్యాచ్‌లు ఆడి 783 పరుగులు చేశాడు.లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కీరన్ పొలార్డ్ ఎంఐ న్యూయార్క్ తరఫున అత్యధికంగా 70 పరుగులు చేశాడు. పొలార్డ్ 39 బంతుల్లో ఆడిన ఈ ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు, 5 ఫోర్లు బాదాడు. ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన క్వింటన్ డికాక్(35), నికోలస్ పూరన్(8) పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడలేకపోయారు. ఎంఐ న్యూయార్క్ ఇన్నింగ్స్ 184 పరుగులకే ముగిసింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ 39 పరుగుల తేడాతో మ్యాచ్ గెలిచింది. ఫాఫ్ డుప్లెసిస్ సారథ్యంలోని టెక్సాస్‌కు ఇది ఐదో విజయం, అయితే ఎంఐ న్యూయార్క్ జట్టు ఇది ఆరో ఓటమి. ఈ విజయంతో టెక్సాస్ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. పాయింట్ల పట్టికలో ఎంఐ న్యూయార్క్ ఐదో స్థానంలో ఉంది. టెక్సాస్ సూపర్ కింగ్స్ 10 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది.మొదటి స్థానంలో శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ ఉంది, ఈ జట్టు 7 మ్యాచ్‌లలో 6 గెలిచి 1 ఓడిపోయింది. వాషింగ్టన్ ఫ్రీడమ్ రెండవ స్థానంలో ఉంది, అది కూడా 7 మ్యాచ్‌లలో 6 గెలిచింది. రెండింటికీ 12-12 పాయింట్లు ఉన్నాయి, కానీ నెట్ రన్ రేట్ ఆధారంగా యూనికార్న్స్ ముందుంది.నాల్గవ స్థానంలో సియాటెల్ ఆర్కస్ ఉంది, అది 7 మ్యాచ్‌లలో 2 గెలిచింది. లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది, అది 7 మ్యాచ్‌లలో కేవలం 1 గెలిచింది.

# అల్లరి నరేష్ 'ఆల్కహాల్'.. ఫస్ట్ లుక్ కిక్కిచ్చేలా..

టాలీవుడ్ హీరో అల్లరి నరేష్ టాలెంట్ గురించి అందరికీ తెలిసిందే. కామెడీ సినిమాలతో తెలుగు సినీ ఇండస్ట్రీలో వేరే లెవెల్ క్రేజ్ సంపాదించుకున్నారు. అయితే కొంతకాలం క్రితం తన స్టైల్ మార్చేశారు. రొటీన్ కథలను పక్కన బెట్టి సీరియస్ మూవీలు చేస్తున్నారు. హిట్టు ఫ్లాపులతో సంబంధం లేకుండా విభిన్న కథలతో రూపొందుతున్న సినిమాల్లో నటిస్తున్నారు.సాలిడ్ కంటెంట్ ఉన్న చిత్రాల్లో యాక్ట్ చేస్తున్న అల్లరి నరేష్.. ఇప్పుడు 63వ మూవీతో బిజీగా ఉన్నారు. ఫ్యామిలీ డ్రామా ఫేమ్ మెహర్ తేజ్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. నేడు అల్లరి నరేష్ పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ టైటిల్ ను రివీల్ చేశారు. ఫస్ట్ లుక్ కూడా రిలీజ్ చేశారు. ప్రస్తుతం నరేష్ ఫస్ట్ లుక్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది."విభిన్నమైన రీతిలో మునిగిపోతున్నారు... మన హీరో అల్లరి నరేష్.. ప్రత్యేక రోజున ఇంతకు ముందు ఎప్పుడూ చూడని అవతారంలో ప్రదర్శిస్తున్నాం. మన ప్రియమైన అల్లరి నరేష్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆల్కహాల్ అతి త్వరలో మిమ్మల్ని పూర్తిగా ఆవహిస్తుంది" అంటూ మేకర్స్.. ఫస్ట్ లుక్ ను రివీల్ చేయగా.. నెట్టింట తెగ ట్రెండ్ అవుతోంది.అయితే మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్ లో నరేష్ ఆల్కహాలిజంలో పూర్తిగా మునిగిపోయినట్టుగా కనిపిస్తున్నారు. సినిమా భ్రమ, వాస్తవికత మధ్య నడిచే కథతో తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఫస్ట్ లుక్ అదిరిపోయిందని.. కిక్కిచ్చేలా ఉందని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు. వెయిటింగ్ ఆఫర్ మూవీ అని చెబుతున్నారు.ఇక ఆల్కాహాల్ మూవీ విషయానికొస్తే.. రుహానీ శర్మ హీరోయిన్ గా నటిస్తున్నారు. గిబ్రాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అదే సమయంలో నరేష్ పుట్టినరోజు సందర్భంగా బర్త్ డే విషెస్ వెల్లువెత్తుతున్నాయి.




# ఎన్టీఆర్ సినిమా కోసం అమ్మడి డిమాండ్..!



సప్త సాగరాలు దాటి సినిమాతో సూపర్ పాపులర్ అయిన రుక్మిణి వసంత్ ఇప్పుడు టాలీవుడ్ లో ఫేవరెట్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకుంది. మామూలుగానే కన్నడ నుంచి వచ్చిన భామలకు మంచి డిమాండ్ ఉంటుంది. సో సప్త సాగరాలు దాటి సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించిన రుక్మిణి ఇక్కడ వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. ఆల్రెడీ నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసిన రుక్మిణి ఆ సినిమాతో అంత ఇంపాక్ట్ చూపలేకపోయింది. ఆ సినిమా కూడా ఎప్పుడో తీశారన్నట్టుగానే వచ్చింది.ఇక ఇదిలా ఉంటే ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో ప్రాజెక్ట్ లో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. ఈమధ్యనే అమ్మడు షూటింగ్ లో పాల్గొన్నదని తెలుస్తుంది. ఎన్టీఆర్ తో ఛాన్స్ అంటే రుక్మిణికి టాలీవుడ్ లో స్టార్ స్టేటస్ వచ్చినట్టే లెక్క. ఐతే ఈ సినిమాలో నటించేందుకు గాను అమ్మడు భారీగానే రెమ్యునరేషన్ అందుకుంటుందని తెలుస్తుంది. కన్నడ సినిమాల్లో హీరోయిన్స్ కి అంత ఎక్కువ పారితోషికం ఉండదు. అక్కడ స్టార్ హీరోయిన్స్ కే కోటి కన్నా ఎక్కువ ఇవ్వరు.రుక్మిణి వసంత్ అయితే ఇప్పటివరకు మేకర్స్ ఇచ్చిన పారితోషికం తీసుకోవడమే కానీ తను డిమాండ్ చేసింది లేదు. ఐతే ఎన్టీఆర్ సినిమాకు మాత్రం అమ్మడు కోటిన్నర దాకా రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందని టాక్. తెలుగు హీరోయిన్స్ అది కూడా కాస్త ఫాం లో ఉన్న హీరోయిన్స్ కి కోటిన్నర ఏంటి 2 కోట్ల నుంచి 3 కోట్లు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఐతే ఈమధ్య స్టార్ హీరోలంతా భారీగా రెమ్యూనరేషన్ పెంచారు కాబట్టి హీరోయిన్స్ కూడా అందుకు తగినట్టుగానే డిమాండ్ చేయాలని ఫిక్స్ అయ్యారు.కాస్త హిట్ ఫాంలో ఉన్న హీరోయిన్స్ ఐతే 5, 6 కోట్లు పారితోషికం తీసుకుంటున్నారు. ఎలాగు తీసేది పాన్ ఇండియా సినిమా కాబట్టి బడ్జెట్ 200, 300 కోట్లు పెడుతున్నప్పుడు హీరోయిన్స్ అడిగిన రెమ్యునరేషన్ ఇచ్చేందుకు నిర్మాతలు సైతం ఓకే అనేస్తున్నారు. రుక్మిణి వసంత్ మాత్రం తెలుగులో ఎన్టీఆర్ సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. మరి ఈ సినిమా అమ్మడికి ఏ రేంజ్ క్రేజ్ తెస్తుందో చూడాలి. ఎన్టీఆర్ సినిమా చేస్తుంది కాబట్టి ఆ తర్వాత అమ్మడికి తెలుగులో వరుస స్టార్ ఛాన్స్ లు వస్తాయని చెప్పడంలో సందేహం లేదు.

# కీర్తి కోసం డబుల్ ప్యాకేజ్..?

మహానటి కీర్తి సురేష్ తెలుగులో కాస్త గ్యాప్ ఇచ్చినా మళ్లీ ఇక్కడ వరుస ప్రాజెక్ట్ లతో అలరించేందుకు రెడీ అయ్యింది. దసరాతో సూపర్ హిట్ అందుకుని భోళా శంకర్ తో ఫ్లాప్ ఫేస్ చేసిన కీర్తి సురేష్ ఆ తర్వాత అటు తమిళ్, హిందీలో కూడా సినిమా చేసింది. ఐతే కీర్తి సురేష్ ని మళ్లీ తెలుగు తెర మీద అలరించేలా చేయాలని మేకర్స్ డిసైడ్ అయ్యారు. కీర్తి సురేష్ ఖాతాలో రెండు క్రేజీ ప్రాజెక్ట్ లు ఉన్నాయి. అందులో ఒకటి విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధన్ ఒకటి కాగా మరోటి వేణు డైరెక్ట్ చేస్తున్న ఎల్లమ్మ ఉంది.ఈ రెండు సినిమాల్లో కీర్తి సురేష్ కి మంచి రోల్ దక్కినట్టు తెలుస్తుంది. అంతేకాదు ఈ రెండు సినిమాలు ఒకే బ్యానర్ లో వస్తుండటం విశేషం. రౌడీ జనార్ధన్, ఎల్లమ్మ రెండు సినిమాలను నిర్మిస్తున్నారు స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు. ఆయన ఇలా ఒక హీరోయిన్ ని రెండు సినిమాల్లో తీసుకున్నారు అంటే సంథింగ్ స్పెషల్ అన్నట్టే లెక్క. ఎందుకంటే ఏదో ఒక సినిమాలో తీసుకున్నాం కదా అని మరో సినిమాలో కొనసాగిద్దాం అనుకునే టైప్ అయితే దిల్ రాజు కాదు.రౌడీ జనార్ధన్ ఒక కమర్షియల్ సినిమా ఐతే ఆ సినిమాలో కూడా కీర్తి సురేష్ రోల్ కి ప్రాధాన్యత ఉన్నట్టు తెలుస్తుంది. ఇక మరోపక్క ఎల్లమ్మలో ఆమెదే మెయిన్ హైలెట్ రోల్ అని తెలుస్తుంది. ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ రోల్ మరోసారి అవార్డ్ విన్నింగ్ తెప్పించేలా ఉంటుందని టాక్. సో ఈ రెండు సినిమాల వల్ల కీర్తి సురేష్ మళ్లీ టాలీవుడ్ లో బిజీ కానుంది.అంతేకాదు ఈ రెండు సినిమాలకు కలిపి అమ్మడు భారీ రెమ్యునరేషన్ అందుకుంటుందని తెలుస్తుంది. కీర్తి సురేష్ తీసుకునే రెమ్యునరేషన్ కన్నా ఈ రెండిటికీ ఎక్కువ ఉందని తెలుస్తుంది. కీర్తి సురేష్ కోసం దిల్ రాజు డబుల్ ప్యాకేజ్ ఇస్తున్నట్టు తెలుస్తుంది. సో అటు సినిమాల పరంగా శాటిస్ఫ్యాక్షన్ తో పాటుగా ఇటు రెమ్యునరేషన్ పరంగా కూడా కీర్తి సురేష్ చాలా హ్యాపీ అని తెలుస్తుంది. తప్పకుండా కీర్తి సురేష్ కి ఈ సినిమాల వల్ల మంచి లాభం చేకూరుతుందేమో చూడాలి. కీర్తి సురేష్ ఫ్యాన్స్ కి మాత్రం ఈ రెండు సినిమాలు సూపర్ ట్రీట్ అందిస్తాయని తెలుస్తుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM